# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 193 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 02 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 193 02-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రత్యేక సందేశం

# చంద్రబాబు తొలిసారి సీఎం అయ్యి.. నేటికి 30 ఏళ్లు..









- పేదల అండగా నిలిచిన చంద్రన్న..
- పేద కుటుంబాలను విముక్తి చేయడానికే పి.ఫోర్ విధానాన్ని చంద్రన్న చేపట్టారు...
- అభివృద్ధి పథంలో మైలురాయి
- భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడు చంద్రన్న..
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు...

పాతర్ల రమేష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి . సీనియర్ జర్నలిస్టు



దేశములో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ, పేద కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కలిగించడానికే పి.ఫోర్ విధానాన్ని ఉద్యమ స్ఫూర్తితో చంద్రన్న చేపట్టారని పేదల మనిషిగా గుర్తింపు పొందారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ పేదరిక రహిత సమాజమే లక్ష్యంగా సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధికి బాటలు నడిపేందుకు నాడు విజన్ 2020 విజయవంతంగా చేపట్టి, ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 కి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడంతో పాటు అసమానతలు తగ్గించేందుకు అన్నదాత సుఖీభవ. అన్నా క్యాంటీన్లు. దీపం 2. ఎన్టీఆర్ భరోసా. శ్రీ శక్తి తల్లికి వందనం. వంటి ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని ఆయన తెలిపారు దేశములోనే అత్యధికంగా వృద్ధాప్య

- మిగతా 2లో..









## పుట్టపర్తి సాయిబాబా సంకల్పం గుర్తుచేసుకున్న చంద్రబాబు

### చంద్రబాబుకు పలువురు అభినందనలు

అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

అమరావతి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి సత్యసాయిబాబాచూపిన తపన, సంకల్పబలం గురించి స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. పుట్టపర్తి, చుట్టుపక్కల తాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టినా ప్రాజెక్టు పూర్తిచేస్తాను అని సాయిబాబా అన్న సంకల్పాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. గొప్ప లక్ష్యం కోసం కృషి చేస్తే నిధులు, సహకారం సహజంగానే వస్తాయని అన్నారు.ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా, అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. ప్రజాసేవలో అంకితభావం ఎంత అవసరమో వివరించారు.

**తపన ఉంటే ఏదైనా సాధ్యం**

"సత్యసాయిబాబా ఒకసారి పిలిచి తాగునీటి సమస్యపై మాట్లాడారు. భక్తుల సహకారంతో లేదా నిలయాన్ని తాకట్టు పెట్టినా ప్రాజెక్టు పూర్తిచేస్తానని ఆయన చెప్పినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఆయన పిలుపుతోనే పెద్దఎత్తున నిధులు వచ్చాయి. ప్రాజెక్టు విజయవంతమైంది" అని చంద్రబాబు వివరించారు. సంకల్పం ఉంటే అసాధ్యమని ఏదీ లేదని ఆయన అన్నారు.తన పాలనలో ఎదురైన సవాళ్లను ప్రస్తావిస్తూ చంద్రబాబు, విమర్శలకు భయపడితే సంస్కరణలు సాధ్యం కాదని అన్నారు. "నేను ఎప్పుడూ కొత్తగా ఆలోచించేందుకు వెనకడుగు వేయలేదు. విద్య, సాగునీటికి ప్రాధాన్యం ఇచ్చాం. వెనుకబడిన రంగారెడ్డి జిల్లాలో 240 ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించాం" అని గుర్తుచేశారు.

**ఐటీ అభివృద్ధికి పునాది వేసిన విధానం**

హైదరాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, భూములు ఇస్తామన్నా

- తరువాయి 2లో..

## దమ్ముంటే అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం..

- వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్
- రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
- బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ
- గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ

అమరావతి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో

- తరువాయి 2లో..







## తగ్గుముఖం పట్టిన గోదావరి

- ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక
- భద్రాచలం వద్ద రెండవ, మొదటి ప్రమాద హెచ్చరికలు ఉపసంహారణ
- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు



అమరావతి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. శ్రీకాకుళం జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. లావేరు ఎంపిడిఒ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు రెండుగంటలపాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రధాన రహదారులపైకి నీరు చేరింది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. విశాఖ జిల్లా భీమునిపట్నం, మద్దిలపాలెం, గాజువాక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. మూడు రోజులుగా భయపెట్టిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వద్ద ఆదివారం రాత్రి 48.10 అడుగులు ఉన్న నీటి మట్టం సోమవారం 42.05 అడుగులకు చేరింది. దీంతో రెండవ, మొదటి ప్రమాద హెచ్చరికలను అధికారులు ఉపసంహరించారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ఆదివారం రాత్రి నుంచి పెరుగుతూ వచ్చిన గోదావరి సోమవారం నాటికి స్థిరంగా ఉంది. ప్రస్తుతం అక్కడ 13.10 అడుగుల నీటి మట్టం నమోదైంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజీ 175 గేట్లను ఎత్తి 11,79,236 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. సోమవారం రాత్రికి కాటన్ బ్యారేజీ వద్ద

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## సవాళ్లే అభివృద్ధికి సోపానాలు

భారతదేశం ఎప్పుడూ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించింది. అది జాతీయ ప్రయోజనాలను ముందుంచి, ప్రపంచ శక్తులతో సంబంధాలను నిర్వహిస్తున్నది. అయితే, ఇటీవలి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరించిన విధానాలు ఈ సమతుల్యతను పరీక్షకు గురి చేస్తున్నాయి. ట్రంప్ తన రెండో పదవీకాలంలో భారత్- పాకిస్తాన్ మధ్య సంభవించిన యుద్ధాన్ని తాను అడ్డుకున్నానని పదేపదే చెప్పుకుంటున్నాడు. ఇది భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా తయారయింది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలపై స్పందించలేనీ బలహీనతకు పడిపోవడం దేశప్రజలకు ఆశ్చర్యం, విచారాన్ని కలిగించింది. మోడీ మౌనం విపక్షాల విమర్శలకు దారితీసింది. చారిత్రకంగా, భారత్ 'కశ్మీర్' లాంటి సున్నితమైన అంశాల్లో కూడా మూడో దేశాల జోక్యాన్ని ఎన్నడూ అంగీకరించలేదు.

1971 ఇండో -పాక్ యుద్ధంలో ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడిని తిరస్కరించి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని సాధించారు. అలాగే, నెహ్రూ కాలంలో స్వతంత్ర అలీన విధానం 'కోల్డ్ వార్' సమయంలో భారత్‌కు ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని, గౌరవాన్ని తెచ్చిపెట్టింది. సోవియట్ యూనియన్‌తోనూ, అమెరికాతో సమానంగా దౌత్యసంబంధాలు కొనసాగించింది. భారత అవసరాలను, ప్రతిష్ఠను కాపాడింది. ఇప్పుడు, 2025లో ట్రంప్ విధానాలు భారత్‌కు కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై అసంతృప్తితో అమెరికా భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలను విధించింది. మొదట 25% ఆగస్టు 1 నుంచి, మరో 25 శాతం అదనంగా 27 నుంచి. ఇది భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.

గత ఏడాది భారత్ అమెరికాకు 87 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేసింది. ఇందులో 55% భారం ఈ సుంకాల దెబ్బకు గురవుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. వస్త్ర పరిశ్రమ, జెమ్స్ అండ్ జ్యువెలరీ, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు, లేబర్ -ఇంటెన్సివ్ సెక్టార్లు తీవ్రంగా నష్టపోతాయి. క్రిసిల్ రిపోర్టు ప్రకారం మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్, ఎంఇఎస్) 45% ఎగుమతులను నిర్వహిస్తాయి. వీటిలో టెక్స్‌టైల్స్ ఎంఎస్‌ఎంఇ 70% వరకు ఎగుమతులు కోల్పోవచ్చు. ఫలితంగా, భారత జిడిపి గ్రోత్ 0.2 నుంచి 0.6 శాతం తగ్గవచ్చు, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది. జులై 2025లో నిరుద్యోగ రేటు 5.2 శాతంగా ఉంది. కానీ ఈ సుంకాలు యువతలో నిరాశను పెంచుతాయి.

ముఖ్యంగా 'ఐటి లే ఆఫ్', ఎంఎస్‌ఎంఇ మూసివేతల నేపథ్యంలో. ఈ సమస్యలు మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గత 11 ఏళ్లలో బిజెపి పాలనలో విదేశీ సంబంధాలు వ్యక్తిగత బంధాలపై ఎక్కువ ఆధారపడ్డాయి. 2019లో హ్యూస్టన్‌లో 'హౌడీ మోడీ', 2020లో గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' ర్యాలీలు మోడీ -ట్రంప్ మధ్య స్నేహాన్ని ప్రదర్శించాయి. కానీ, ఇవి దేశప్రయోజనాలకు బదులు బిజెపి పార్టీ ఇమేజ్‌కు మాత్రమే ఉపయోగపడ్డాయి. ఇప్పుడు, రష్యా నుంచి చవకైన ఆయిల్ కొనుగోళ్లు అమెరికాను రెచ్చగొట్టాయి. భారత్ 2024లో రష్యా నుంచి 53 బిలియన్ డాలర్ల ఆయిల్ కొనుగోలు చేసింది. ఇది గ్లోబల్ మార్కెట్ ధరల కంటే 20- 30 శాతం తక్కువ.

అయితే, ఈ లాభాలు సామాన్యులకు ఏమాత్రం చేరలేదు. ముడి ఆయిల్ బ్యారెల్ ధర 80 డాలర్లుగా ఉన్నప్పుడు కూడా పెట్రోల్ లీటరుకు రూ. 110 ఉంది. గత యుపిఎ ప్రభుత్వంలో 150 డాలర్ల ధరకు 60 రూపాయలుగానే ఉండేది. ఈ వ్యత్యాస లాభాలను మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రిఫైనరీలు రిలయన్స్, నయారా వంటి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రజలను నిలువునా దోచి వాళ్ళ అభివృద్ధి కోసం పంచిపెడుతుందీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇది మోడీ ప్రభుత్వం వ్యాపార ఆప్తులు అదానీ, అంబానీల కంపెనీలకే లాభాలు తేవటానికి అనుకూలంగా ఉందనే విమర్శలకు దారితీస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వాల విదేశాంగ విధానం దీనికి పూర్తి విరుద్ధం. నెహ్రూ అలీనత్వం ద్వారా భారత్‌ను గౌరవప్రదమైన స్థానంలో నిలిపారు. మన్మోహన్ సింగ్ 2008లో అమెరికాతో అణు ఒప్పందం చేసి ఆర్థిక సంస్కరణలు తెచ్చారు.

అప్పుడు రష్యా, అమెరికాతో సమానంగా అశేష ప్రజానీకం అభివృద్ధి కోసమే విదేశాలతో సంబంధాలు కొనసాగాయి.మోడీ పాలనలో మాత్రం పొరుగు దేశాలతో ఉద్రిక్తతలు పెరిగాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు భారత్‌తో సంబంధాలు చెడిపోయాయి. అవి పూర్తిగా భారత్ పట్ల శత్రుభావనలో ఉన్నాయి. ఇటీవల ట్రంప్ సుంకాలు భారత్‌ను చైనా, రష్యాల వైపు నెట్టాయి. షాంఘై సహకార సంస్థ సమావేశం (ఎస్‌సిఇఒ) మోడీ, -పుతిన్, జీ -జిన్‌పింగ్ సమావేశాలు ఇందుకు సాక్ష్యం. ఇది మల్టీపోలార్ వరల్డ్ భారత్ స్వతంత్రతను చూపుతుంది. కానీ ఇప్పుడు మోడీ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండటం కీలకం. ఈ సుంకాలు భారత్‌కు ఒక అవకాశంగా మారవచ్చు.

'మేక్ ఇన్ ఇండియా'ను బలోపేతం చేసి, డొమెస్టిక్ మార్కెట్‌పై దృష్టిపెట్టాలి. అమెరికా బదులు ఆసియా, ఆఫ్రికా మార్కెట్లను అన్వేషించి, ఎగుమతులను వైవిధ్యపరచాలి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను క్రమంగా తగ్గించి, ప్రత్యామ్నాయాలు చూడాలి. ఇది ఇండియా ఆయిల్ బిల్‌ను 9-12 బిలియన్ డాలర్లు పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక స్థిరత్వాన్ని తెస్తుంది. మోడీ ప్రభుత్వం విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఇమేజ్ నుంచి దేశీయ ఆర్థిక ప్రయోజనాల వైపు మళ్లించాలి. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారాలంటే, సుంకాల యుద్ధాల నుంచి నేర్చుకుని, సమగ్ర వ్యూహాలు రూపొందించటం అవసరం. ఇది భారత్ స్వతంత్రతను బలోపేతం చేస్తుంది. కానీ పాలకుల అసమర్థత వల్లే దేశాన్ని తాకట్టు పెట్టే స్థితి (దుస్థితి) మన దేశానికి రాకూడదు.

# చంద్రబాబు తొలిసారి సీఎం అయ్యి నేటికి 30 ఏళ్లు

పింఛన్లు రాష్ట్రముల అమలు చేస్తున్నామన్నారు లక్ష 74 వేల పెన్షన్లు ఐదేళ్లలో చంద్రన్న ఇచ్చారన్నారు. రాష్ట్రములో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తూ లక్షలాది మంది జీవితాల్లో చంద్రబాబు వెలుగును నింపారని ఆయన తెలిపారు పేదలు కడుపునిండా భోజనం చేసేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి లక్షలాదిమంది పేదల కడుపు నింపుతున్నారన్నారు మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు దేశంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి కోటి మంది మహిళ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు కట్టెల పొయ్యి తో మహిళలు ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతోనే దీపం పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు యువశక్తిని ప్రోత్సహించేందుకు జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు 30 ఏళ్ల ప్రస్థానంలో 35 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి కల్పించారని ఆయన తెలిపారు రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో డ్రింప్ డ్రిప్ ఇరిగేషన్ పకృతి వ్యవసాయము రైతులపై విత్తనాలు ఎరువులు సరఫరా చేస్తూ పగటిపూట ఏడు గంటలు ఉచిత విద్యుత్తును ఇస్తున్నామని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ 2014 -2019 మధ్యకాలంలో రూ 79.742 కోట్లు వ్యయం చేయగా అందులో రాయలసీమకు రూ14. 191 కోట్లు ఉత్తరాంధ్రకు రూ 18 32 కోట్లు ఖర్చు చేసి అక్కడి ప్రాజెక్టులను నిర్మిస్తున్నమని ఆయన తెలిపారు. పేద కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కల్పించడానికి పి,ఫోర్ విధానాన్ని ఉద్యమస్ఫూర్తితో చంద్రబాబు నాయుడు చేపట్టారని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని. 77 ఏళ్లుగా నవ యువకుడు.. 45 ఏళ్లగా ప్రజాసేవలో తరిస్తోన్న ధన్యుడు చంద్రబాబుని ప్రజల వద్దకే పాలనకు శ్రీకారం చుట్టిన అధ్యుడు చంద్రబాబు అని ఆయన తెలిపారు నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇది తెలుగు రాష్ట్రాల చరిత్రలో రికార్డ్ సృష్టించిన రోజని. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో చంద్రబాబు ఏపీని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు చంద్రబాబు నాయుడు 47 ఏళ్లగా ప్రజా సేవకులు తరిస్తోన ధన్యుడు చంద్రన్న అని ఆయన కొనియాడారు తెలుగు ప్రజల భవిష్యత్తు మార్గదర్శి చంద్రన్నని చంద్రన్న నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టంఅని ఆయన అన్నారు సాంకేతిక విప్లవము పారదర్శక పాలనకు చంద్రబాబు ప్రతిగా నిలిచారన్నారు 30 ఏళ్ల విశిష్ట నాయకత్వానికి ప్రజల తరఫున చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు 15 ఏళ్లపాటు రాష్ట్రాన్ని నడిపించారన్నారు. ఆ కాలంలో కరువులు, ఆర్థిక సమస్యలు, విద్యుత్ సంక్షోభం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు ఆశాకిరణంలా నిలిచారని ఆయన తెలిపారు. క్రమశిక్షణతో, దూరదృష్టితో సంక్షోభాలను అధిగమించి ప్రజలకు భరోసా కల్పించారన్నారు ప్రజలకు నాణ్యమైన పారదర్శక సేవలందించిన హైటెక్ సీఎం చంద్రబాబు అన్నారు ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు ముందు తర్వాత అన్నట్టు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సంక్షేమ పరిపాలనకు సరికొత్త నిర్వచనం చూపిన దర్శనికుడు చంద్రబాబు అని ఆయన కొనియాడారు 35 క్రితం ఇదే రోజు తొలిసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారని తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత గట్టిమిదిన్నారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాదులో ప్రపంచ పటంలోని నిలిపారన్నారు నాడు చంద్రబాబుకు పొందించిన విజన్ 20-20 కలలు సహకారం చేసి చూపించారన్నారు దేశంలో నదులు అనుసంధానానికి ఆచూడు చంద్రబాబు అని ఆయన కొనియాడారు కృష్ణా జలాలను కృష్ణకు తీసుకొచ్చి కరువు రహిత ఆంధ్రప్రదేశ్కి శ్రీకారం పెట్టారన్నారు విద్యుత్తు ఆర్థిక సంస్కరణలతో ఏపీ అభివృద్ధికి బాటలు వేశారన్నారు ప్రతి కుటుంబం నుంచి ఐటీ ఉద్యోగం కోసం నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మహానీయుడు చంద్రబాబు అని ఆయన కొనియాడారు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రాయ వ్యక్తులు తయారు చేయడం లక్ష్యంతోనే నేడు చంద్రన్న కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు చంద్రన్న కష్టపడి పని చేస్తూ తెలుగు ప్రజలకు సుస్థిర పాలన అందిస్తున్నారని విజయం 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు చంద్రబాబుకు ఇంకా మంచి భవిష్యత్తు ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు ప్రజల కోసం మరింత కష్టపడే శక్తి ఇవ్వాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు 30 ఏళ్ల క్రితం ఇదే రోజు ముఖ్యమంత్రి గారు చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారన్నారు 30 ఏళ్లలో ఎన్నో పాలన సంస్కరణ తెచ్చారన్నారు పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం చంద్రన్న కురిచేసారని 30 ఏళ్లలో చంద్రబాబు ప్రతి నిర్ణయము రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని ఆయన తెలిపారు పేద రైతు బిడ్డలను విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబుకి దక్కిందన్నారు చంద్రబాబు వంటి విజనరీ నాయకుడు దొరకటం తెలుగు ప్రజలు చేసుకున్న అదృష్టమని పాతర్ల రమేష్ కొనియాడారుహైదరాబాద్ అభివృద్ధి అంటే చంద్రబాబు పేరు తప్పనిసరిగా గుర్తు వస్తుందన్నారు. చంద్రన్న కలల ప్రాజెక్టులే హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్. ఆయన తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల వల్లే హైదరాబాద్ ఒక గ్లోబల్ సిటీగా రూపుదిద్దుతుందన్నారు. ఐటీ రంగంలో అనేక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయన్నారు హైదరాబాద్ లో హైటెక్ సిటీ రూపకల్పన చేసిన చంద్రన్న నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీ నిర్మాణానికి చంద్రన్న రూపకల్పనకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాలు, అధునాతన టెక్నాలజీ పరిశ్రమలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే చంద్రన్న లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 63.61 లక్షల మందికి ఉపాధి చంద్రన్న ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 42వేల కోట్ల రూపాయలు పింఛన్ల రూపంలో అందించామన్నారు. ఇది ప్రజల పట్ల చంద్రబాబు చూపుతున్న అంకితభావానికి ప్రతీక అని ఆయన అన్నారు. చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఒక రాష్ట్ర నిర్మాత. అభివృద్ధి, సంక్షేమం, సాంకేతిక రంగాల్లో చంద్రన్న వేసిన పునాది రెండు రాష్ట్రాలకు చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడిగా చంద్రన్న నిలిచారన్నారు రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశబ్దాల నాటి కల చంద్రన్న తోనే సహకారం అయిందని హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణానది జనాలు కుప్పం నియోజకవర్గంలో అడుగుపెట్టాయని నలుగురు ముఖ్యమంత్రుల వల్ల కాని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పూర్తి చేశారని భగీరథుల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు 14 నెలల కాలంలోనే హంద్రీనీవా కాలువను ఆధునీకరణ చేసే కృష్ణా జలాలను రాయలసీమలోని రైతులకు అందించారని ఆయన కొనియాడారు 1995 ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడు నవంబర్ 1 తేది నుండి ప్రజల వద్దకు పాలన అనే మహోన్నత కార్యక్రమంతో రాష్ట్రంలో నూతన ప్రగతికి బాటలు వేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం దశాబ్దాలుగా కార్యాలయాలకే పరిమితమైన పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చి పారదర్శకత ప్రజా కేంద్రీకరణను చంద్రన్న సాధించారని ఈ కార్యక్రమంతో ప్రజా సమస్యలను నేరుగా వినటానికి, పరిష్కరించడానికి ఆస్కారం ఏర్పడిందని ఆయన తెలిపారు గ్రామీణ పట్టణ ప్రాంతాలల్లో అధికారులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించి నిజమైన ప్రజా పాలనకు చంద్రబాబు నాంది పలికారని ఆయన కొనియాడారు, రాష్ట్రంలో షెడ్యూల్ కులాల రక్షణ వారి అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సూచనలను అమలు చేసి ఎస్సీల రక్షణకు ఒక నిర్దిష్ట కమిషన్ ఏర్పాటు చేశారన్నారు ఎస్సీల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం విద్య ఆరోగ్యము ఉపాధి రంగాలలో అనేక సంక్షేమ పథకాలను చంద్రన్న ప్రవేశపెట్టారని ఆయన కొనియాడారు ఎస్సీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు హాస్టళ్ల నిర్మించాలన్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంను చంద్రన్న అమలు చేశారని ఆయన తెలిపారు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని రోజువారి కూలీలు విద్యార్థులు కార్మికులకు పెద్ద అండగా అన్న క్యాంటీన్ లు నిలిచాయని ఆయన తెలిపారు బీసీలకు ఆదరణ పథకం సబ్సిడీ పనిముట్లు అందించాలని బీసీ వర్గాలకు ఆర్థికంగా బలాన్ని చేకూర్చాలని ఆయన తెలిపారు రాష్ట్రంలో కోటి 11 లక్షల మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ లో డ్వాక్రా వ్యవస్థను దేశంలోని మొదటి స్థానంలో ఉందంటే అందుకు మన చంద్రన్న 60 వేల కోట్ల బ్యాంకు రుణాలు పొందడంలో మహిళలు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు నాడు దీపం పథకం ద్వారా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు లో ఇస్తే, నేడు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తూ ఏడాదికి 2.600 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఈ విధంగా విజన్ 2020 కోటి మందికి మహిళలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు చంద్రన్న నడిపించారని ఆయన గుర్తు చేశారు.

# పుట్టపర్తి సాయిబాబా సంకల్పం గుర్తుచేసుకున్న చంద్రబాబు

కంపెనీలు ముందుకు రాలేదు. మౌలిక సదుపాయాలు కల్పించి, వారిని ఒప్పించి హైటెక్స్ వంటి సంస్థలను తీసుకొచ్చాం అని తెలిపారు. విజన్ ఉంటే ప్రాంతాలు ఎలా మారిపోతాయో ఇది నిదర్శనమని అన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు కీలకం అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఫ్యాక్షన్, తెలంగాణలో నక్సలిజం, హైదరాబాద్‌లో మత ఘర్షణలు ఒకప్పుడు భయంకరంగా ఉండేవి. సమర్థులైన అధికారులను నియమించి ఉక్కుపాదం మోపాం. లా అండ్ ఆర్డర్ కఠినంగా అమలు చేసి ప్రశాంత వాతావరణం తీసుకొచ్చాం అని తెలిపారు.

**మహిళా సాధికారత, రైతు సంక్షేమం**

డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసినప్పుడు విమర్శలు ఎదురైనా, నేడు వాటి ఫలితాలు దేశమంతా స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. రైతుల కోసం దేశంలోనే తొలిసారిగా ఇన్‌పుట్ సబ్సిడీ అమలు చేశామని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి బాధితులను సురక్షితంగా చేర్చిన విషయాన్ని గుర్తుచేశారు.ఓట్లు రావచ్చు, రాకపోవచ్చు. కానీ కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడమే నాకు తృప్తి ఇస్తుంది అని చంద్రబాబు అన్నారు. కులవృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా అండగా నిలిచామని తెలిపారు. అధికారులు సృజనాత్మకంగా ఆలోచించి పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని సూచించారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం..

సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

**పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు**

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**సంపద సృష్టితోనే సంక్షేమం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

**రాయలసీమకు రత్నాల హారం**

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

# తగ్గుముఖం పట్టిన గోదావరి

వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సోమవారం కలెక్టర్ సెలవు ప్రకటించారు. లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

**లంక గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

శబరి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పోలవరం ముంపు మండలాలైన కుక్కునూరు మండలంలో 12 గ్రామాలకు, వేలేరుపాడు మండలంలో 15 గ్రామాలకు రాకపోకలు పునరుద్ధరణ కాలేదు. పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరి ఉరకలేస్తోంది. కోడేరు వద్ద గోదావరి వరద ఉధృతి మరింత పెరిగింది. ఆచంట మండలంలో లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏటిగట్టు దిగువన ఉన్న లంక భూములు ముంపునకు గురికావడంతో కూరగాయ, కొబ్బరి తోటలు నీట మునిగాయి. యలమంచిలి మండలంలోని కనకాయలంక, పెదలంక, బాడవ, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, గంగడపాలెం, అబ్బిరాజు పాలెం, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, కంచుస్తంభంపాలెం తదితర గ్రామాలను వరద నీరు చుట్టిముట్టింది. విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాకల్లోని పలు గ్రామాలు ముంపులోనే ఉన్నాయి. సుమారు 50 గ్రామాల రహదారులపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటికే కొందరు గ్రామాలను విడిచి గుట్టలపైకి, పునరావాస కేంద్రాలకు చేరుకోగా అక్కడ వారిని సమస్యలు వేధిస్తున్నాయి. చింతూరు మండలంలో సోకులేరు వాగు ఉధృతి ఇంకా తగ్గలేదు. ఆంధ్ర %-% ఒడిశా రహదారి 326పై వరద నీరు ప్రవహిస్తుండడంతో రెండు రాష్ట్రాలకు రాకపోకలకు ఇబ్బంది ఎదురైంది. పలు గ్రామాలకు అధికారులు పడవలపైనే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

**శ్రీశైలం పది గేట్ల ద్వారా నీటి విడుదల**

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం ఆరు గంటలకు జలాశయం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 2,67,440 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.10 అడుగులుగా ఉంది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 199.7354 టిఎంసిలుగా నమోదయింది. ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 3,42,398 కాగా అవుట్ ఫ్లో 3,28,125 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.

# భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

విడుదల చేశారు. చంద్రబాబు దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి అని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కొనియాడారు. "భవిష్యత్తును ఊహించి ప్రణాళికబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు అభివృద్ధిని పరుగులు పెట్టించాయి. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలో కొండలు, గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. 90వ దశకంలో ఆయన ఐటీ రంగానికి పెద్దపీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదల కోసం వెలుగు ప్రాజెక్టు ప్రారంభం, మీసేవా కేంద్రాల ఏర్పాటు వంటి నూతన ఆవిష్కరణలు చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం.

రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు, వీటితోపాటు పారిశ్రామికవృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలను తెలియజేస్తుంది. పాలనా వ్యవహారాల్లో టెక్నాలజీ వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి నిర్దేశకత్వంలో మా మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తోంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలలో భాగంగా

# మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యేలు



ఉప్పలగుప్తం, సెప్టెంబర్ 01(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలలో భాగంగా ఉప్పలగుప్తం మండలం గొల్లవెల్లి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యేలు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, ఆకుల బుజ్జి, RDS ప్రసాద్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ zptc దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నల్లా చిట్టి, బండారు వెంకన్నబాబు, సందీప్,ఇసుకుపట్ల రఘుబాబు, ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం సుధ సూర్య మోహన్, ఆకుల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు





## స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు





జగ్గంపేట(కాకినాడ) సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నవయుగ వైతాళికుడు, స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చంద్రబాబుకి శుభాకాంక్షలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియాజేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు గర్వకారణమైన రోజు ఇది. అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూనేటి రోజు రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం, 1995 సెప్టెంబర్ 1న శ్రీ నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అని అన్నారు.గత మూడున్నర దశాబ్దాలుగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన, రాష్ట్ర పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక పరిపాలన, పేదరిక నిర్మూలన వంటి రంగాలలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఈ 30 ఏళ్ల కాలంలో చంద్రబాబు గారు చేపట్టిన 30 అతి కీలకమైన పథకాలు, సంస్కరణలు, కార్యక్రమాలు ఇవి:1. ప్రజల వద్దకే పాలన – ప్రత్యక్ష పరిపాలన2. జన్మభూమి కార్యక్రమం – ప్రజల భాగస్వామ్య పాలన3. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం4. బాలికా విద్యా ప్రోత్సాహం – దీపం పథకం5. బిసిలకు ఆదరణ – కులవృత్తుల ప్రోత్సాహం6. ఎస్సీల రక్షణ – పున్నయ్య కమిషన్ అమలు7. స్థానిక సంస్థల్లో బిసిలు, మహిళలకు రిజర్వేషన్లు8. మైనారిటీలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు9. తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాలు10. విద్యుత్ రంగసంస్కరణలు11. తొలి ప్రైవేట్ విమానాశ్రయం 12.టెలికాంసంస్కరణలకు సూచనలు13. పిపిపి మోడల్‌తో నేషనల్ హైవేస్ – గ్రామ రోడ్లు 14. హైటెక్ సిటీ నిర్మాణంఐటీ విప్లవం15. ఇంజనీరింగ్ కాలేజీల విస్తరణ16. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు17. విజన్ 2020 రూపకల్పన18. విద్యా రంగ సంస్కరణలు – 1.80 లక్షల టీచర్ల నియామకం19. టూరిజం ప్రోత్సాహం – దేవాలయాల పరిరక్షణ20. డిజిటల్ గవర్నెన్స్21. డిజిటల్ కరెన్సీ కమిటీ చైర్మన్‌గా సేవలు22. స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం23. అన్నా క్యాంటీన్‌లు 24. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ25. రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులు 26. నదుల అనుసంధానం 27. ఎస్సీ వర్గీకరణ అమలు 28. రియల్ టైం గవర్నెన్స్ 29. అమరావతి రాజధాని నిర్మాణం30. పేదరిక నిర్మూలన P4 కార్యక్రమంచంద్రబాబు గారి దూరదృష్టి, విజన్, అభివృద్ధి పట్ల నిబద్ధత రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తూనే ఉన్నాయి. మరొక 30 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేయాలని అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు

# 26 వినతులు : ఎన్.మౌర్య

తిరుపతి, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కు 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 25 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, నరేంద్ర లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాగా రిజర్వాయర్ కాలనీ లోని మా ఇంటి వద్ద ఖాళీ లో చెత్త వేస్తున్నారు పరిష్కరించాలని, గొల్లవాని గుంట నందు సీసీ రోడ్లు వేయాలని, భర్త మరణించాడు ఆస్తి పన్ను తన పేరుకు మార్చాలని, ఎస్.జి కాలని లోని మునిసిపల్ స్కూల్ నందు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసి, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని, యు డి ఎస్ సమస్య పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఉపాధ్యాయనగర్ ప్రధాన మార్గంలో ఆక్రమణలు తొలగించాలని, సాయి విష్ణు లే అవుట్ నందు ఆపేసిన డ్రైన్ నిర్మాణం చేయాలని కోరారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,69,06,902/-

అన్నవరం, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారికి హుండీల ద్వారా రూ. 1,69,06,902/- సమకూరిందని దేవస్థానం ఈవో, వీర్ల సుబ్బారావు, ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్ తెలిపారు. సోమవారం మేరకు హుండీల లెక్కింపు వివరాలు మీడియాకు ప్రకటన ద్వారా విడుదల చేశారు. బంగారం39 గ్రాములు, వెండి765 గ్రాములు, యూఎస్ఏ డాలర్ 170, ఇంగ్లాండ్ ఫౌండ్ 25, సింగపూర్ డాలర్ 5, ఆస్ట్రేలియా డాలర్ 10, సౌదీ సెంట్రల్ బ్యాంక్ 10, డ్షిహ్మాస్ 455, కత్తర్ 20, కెనడా డాలర్స్ 5, వచ్చాయని పేర్కొన్నారు ఆలయ నిబంధనలను అనుసరించి లెక్కింపు కార్యక్రమం పూర్తి చేసినట్టు పాల్గొన్నారు, వచ్చిన ఆదాయం మొత్తం స్వామివారి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు , చైర్మన్ ఐ,వి,రోహిత్. నాయి బ్రాహ్మణులు, పండితులు, దేవస్థానం సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అమలాపురం పట్టణం 25వ వార్డులో

# పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గౌరవ శ్రీ అయితాబత్తుల ఆనందరావు.





అమలాపురం, సెప్టెంబర్ 01(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అమలాపురం పట్టణం 25వ వార్డులో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరవ శ్రీ అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్,అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, భాస్కర్ల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు స్మార్ట్‌కార్డులు పంపిణీ





తుని సెప్టెంబర్ 01(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అభివృద్ధిలో యనమల మార్క్ కనబడుతోంది.ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ విప్ యనమల దివ్య అమలు చేస్తున్న అభివృద్ధి ప్రణాళికలు జనం ప్రశంసలందుకుంటున్నాయి.వైకాపా పాలనలో అభివృద్ధి మోకరిల్లితే జననేత్రి యనమల దివ్య నేతృత్వంలో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నాయి.అందుకనే యనమల దివ్య వస్తున్నారంటే ఆయా సభలు మహిళా సందడే కనబడుతుంది.ఇవాళ తుని మండలం తాళ్ళూర్లో మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. తహాశీల్దార్ జీ ప్రసాదరావు పర్యవేక్షణలో జారీ చేసిన స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే యనమల దివ్య లబ్ధిదారులకు అందజేశారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధిలో యనమల మార్క్ చూపిస్తానన్నారు.తాళ్ళూరులో తుని హయాంలో జరిగిన అభివృద్ధి ని వివరించిన ఆమె షాదీఖానాతో పాటు పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు , బీజేపీ నేత వెలుగుల గోపాలకృష్ణ స్థానిక నాయకులు సుర్ల సూర్యనారాయణ, తమరాన రామకృష్ణ, తమరాన కృష్ణ, ఆవు గడ్డి వెంకటరమణ, ఎడ్ల సత్యనారాయణ, షేక్ మదీనా వల్లి, షేక్ రబ్బాని, షేక్ హుస్సేన్, షేక్ మదీన పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

# అందించడమే టీడీపీ లక్ష్యం





తుని సెప్టెంబర్ 01(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

.మీ ఆనందమే మా సంతోషం.సంక్షేమం పేదల హక్కు. అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ అజెండా.ఆదిశగా ఎలాంటి రాజకీయ వివక్షత చూపకుండా నిరుపేదల తలుపు తట్టి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.కోటనందూరు మండలం కాకరాపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.అభివృద్ధి ప్రదాయిని యనమల దివ్యకు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరంధ్రం పట్టారు .తొలుత స్థానిక నాయకులతో కలిసి యనమల దివ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసారు.మహిళలను ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యుత్, మంచినీటి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు గాడి రాజబాబు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి డ్యామ్ నుంచి దిగువ ప్రాంతాలకు 6,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాం

## లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి : జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు సెప్టెంబర్ 01(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎగువ ప్రాంతాల నుంచి భారీగా తమ్మిలేరు కు వరద నీరు వచ్చి చేరుతుండటంతో, నాగిరెడ్డి డ్యామ్ నుంచి దిగువ ప్రాంతాలకు 6,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం, ఎస్పీ కె. కిషోర్ వారి యొక్క ఆదేశాల మేరకు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏలూరు ఆర్డీఓ యం. అచ్యుత అంబరీష్ ప్రజలకు సూచించారు. ఈ అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు నష్టం జరగకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా లేదా సహాయం కావాలన్నా,



వెంటనే డయల్ 112కు కాల్ చేయాలని అధికారులు కోరారు. తమ్మిలేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తగిన జాగ్రత్తలను వివరించి, ప్రస్తుతం ఉన్న నివాసాలను వెంటనే ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరూ అధికారులకు సహకరించాలని, ప్రభుత్వం మరియు అధికారుల సూచనలను పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలని చెప్పారు. అత్యవసర సహాయం కోసం డయల్ 112కు కాల్ చేయాలన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ప్రజల రక్షణకు పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## వినాయక ఊరేగింపులో డీజే అనుమతులు లేవు

### ఎస్ఐ సంతోష్ కుమార్



వి ఆర్ పురం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేకరి) : వినాయక నిమజ్జన ఊరేగింపు సమయాల్లో గ్రామాల్లో డీజే బాక్స్‌లకు అనుమతులు లేవని ఎస్ఐ సంతోష్ కుమార్ సోమవారం తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులపై ప్రత్యేకంగా వివరాలు తెలియజేశారు. సాయంత్రం 6 గంటల లోపలే నిమజ్జనాలు పూర్తి చేయాలని, మద్యపానంతో వాహనాలు నడపరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఇంకెన్నాళ్లు ఈ వరద కష్టాలు



వి ఆర్ పురం, సెప్టెంబర్ 1(తెలుగు రాష్ట్రం విలేఖరి): ముంపు గ్రామాలలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే నాటు పడవలే దిక్కయ్యాయి. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విలీన మండలాల్లో లోతట్టు గ్రామాలను వరద నీరు ముంచెత్తిన విషయం తెలిసిందే. దీంతో ఐదు రోజులుగా విద్యార్థులను పాఠశాలలకు పంపించలేదని, వారి భవిష్యత్తుపై బెంగతో సోమవారం నాటు పడవలపై వడ్డిగూడెం గ్రామం నుంచి వి ఆర్ పురం పాఠశాలకు పంపించామని తల్లిదండ్రులు వాపోతున్నారు. పంట పొలాలన్నీ వరద నీటితో మునగాడంతో, వ్యవసాయ కూలి పని చేద్దామంటే, పని లేక ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులు, సరిపోక పిల్లాపాపలతో నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వరద బాధిత గ్రామ ప్రజలు కోరారు. ఇంకెన్నాళ్లు ఈ వరద కష్టాలు, మేము భరించ లేకున్నామంటూ బాధితులు ఆవేదన చెందుతూ, పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి, ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ముంపు ప్రజలు, ప్రభుత్వమును,ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### శాసన సభ్యులు రోషన్ కుమార్



చింతలపూడి, సెప్టెంబర్1 (తెలుగురాష్ట్రం విలేఖరి): చింతలపూడి పట్టణ ఆరోగ్య కేద్రం లో జరిగిన అభివృద్ధి సంఘ సమావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.పట్టణ ఆరోగ్య కేంద్రానికి చైర్మన్ గా సొంగా. యేసుపాదం ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ నీయమించారు. ఈ కార్యక్రమం లో శాసనసభ్యులు ఏఎన్ఎం లతో, ఆశా వర్కర్ లతో ముఖాముఖీ నిర్వహించారు. ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు వాళ్ళ నుంచి వచ్చే స్పందన ఎలా ఉంది, మీ సమస్య లు ఏంటి అని అందరిని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి గీత మాట్లాడుతూ.. మాకు హాస్పిటల్ కు కావాల్సిన బిల్డింగ్ లేదు, ఏర్పాటు చేయగలరు అని శాసన సభ్యులవారిని అడగగానే కమిషనర్ రెస్పాండ్ అయ్యి ఆల్రెడీ బిల్డింగ్ కావాల్సిన ఫండింగ్ వచ్చిందని త్వరలో నూతన హాస్పిటల్ భవనం ఏర్పాటు చేస్తాము అన్నారు. గైనకాలజిస్ట్ లు కూడా ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఋ-

## తిరిగి రాయలేని చరిత్రను సొంతం చేసుకున్న చంద్రబాబు

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి



దెందులూరు, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) పేదల సేవలో భాగంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు.. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ "పేద ప్రజలకోసం అహర్నిశలు తపించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని, తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడు గారి అనుభవం, అపార ప్రతిభ ఈ రాష్ట్ర దశ దిశను మార్చడంలో ఎంతో కీలకంగా మారిందనీ అన్నారు. ఆనాడు పేద ప్రజల కోసం రూ.30 రూపాయలతో సామాజిక పింఛన్లు ప్రారంభించిన ఘనత స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారికే సొంతం అని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 35,802 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.15కోట్ల 20లక్షల రూపాయలను ఫించన్ రూపంలో అందించి అండగా నిలుస్తున్నాం అని అన్నారు.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా చేసిన హౌసింగ్ మ్యాపింగ్ వల్ల కొంతమందికి సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యను కూడా పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో, పేద బడుగు బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధితో వారి అభివృద్ధి కోసం, సాధికారత కోసం, కృషి చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారూ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుందని, మరెవ్వరూ కూడా ఆ రికార్డు స్థాయిని కనీసం తాకను కూడా తాకలేని స్థాయికి చంద్రబాబు నాయుడు గారి కీర్తి పతాక చేరుకుందని తెలిపారు.. ఆనాడు విజన్2020 గా గాని , ఈరోజు స్వర్ణాంధ్ర 2047 గా గాని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న ప్రణాళిక రూపకల్పన కృషి ఎనలేనిదని అన్నారు.. తల్లికి వందనం ద్వారా పిల్లలందరికీ కూడా 13 వేల రూపాయలు చొప్పున వారి తల్లుల బ్యాంకు ఖాతాలో జమచేసి పిల్లల బంగారు భవితకు అండగా నిలిచారని అన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు స్మార్ట్ విధానంలో కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలులో ఎక్కడైనా సమస్య ఏర్పడి అర్హులకు రాకపోయినట్లయితే వారి సమస్యను గుర్తించి సత్వరమే పరిష్కరించేలా కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.. పేదల పట్ల చిత్తశుద్ధితో 200 రూపాయల ఫించను 2000 రూపాయలు చేసిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని, అయితే దాన్ని 3000 రూపాయలు చేస్తామని చెప్పి ఏటా 250 పెంచుతామంటూ ప్రజలను మోసం చేసిన వ్యక్తిగా జగన్ ప్రజల్లో తిరస్కారానికి గురైయ్యాడని అన్నారు. అదేవిధంగా 2024 ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 రూపాయల ఫించను తదుపరి నెలలోనే 4వేల రూపాయలు పెంచి గత బకాయితో కలిపి ?7,000 అందించి పేదలకు అన్ని విధాల అండగా నిలిచామని అదే విధంగా అనారోగ్యానికి గురైన వారికి అందిస్తున్నటువంటి పింఛన్లు కూడా ఆయా పేద వర్గాలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. దెందులూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు..

## 200 మంది టీడీపీలోకి చేరిక



తుని, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి).. కోటనందూరు తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటేనా. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి వైసీపీకి ఝలక్ ఇచ్చేందుకు సీనియర్ నేతలు కలిసొచ్చేవారికి పసుపు కండువాలు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ సీనియర్ నేతలు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, వెలగా వెంకట కృష్ణారావు సారథ్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు జరిగాయి.దాదాపు 200 మంది వైసీపీకి గుడ్ బై చెప్పి యనమల నాయకత్వంలో టీడీపీలో చేరారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో వీరందరికి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పసుపు కండువాలు వేస్తే ప్రభుత్వ విప్ యనమల దివ్య టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి, గాడి రాజబాబు అంకంరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు స్థానిక నాయకులు గాడి ప్రసాద్. దార్ల గోపి. పంపన బోయిన యర్రయ్య. పంపన బోయిన శివ. అంకారెడ్డి వెంకటేష్. మూరా దేవదానం. కడితి నూకరాజు. జల్లు నాగరత్నం. కస్పే శ్రీను. కొరుప్రోలు అప్పలరాజ. పంపన బోయిన దేవుళ్ళు. పల్లా కిషోర్. లాలం కిషోర్. నందిక సత్యన్నారాయణ. నందిక జాన విక్టర్. పాలిక ప్రసాద్. బత్తిన తాతీలు. యంద్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు



## తెలుగు జాతి చరిత్రను మలుపుతిప్పిన రోజు..

### సీఎం నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



ఏలూరు సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎన్నో విమర్శలు, సందేహాల మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒకపక్క పార్టీని, మరో పక్క ప్రభుత్వాన్ని చాకచక్యంగా నడుపుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వమే దిక్సూచి అనే విధంగా తెలుగువారి మనసుల్లో ముద్ర వేయించుకుని, తెలుగుదేశం పార్టీని మూడు సార్లు ఒంటి చేత్తో గెలిపించటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటూ, దేశం కంటే ముందు ఆలోచించే తన విజన్ తో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ దూసుకెళుతున్న ఆయనకు మనందరం అండగా నిలబడితే చాలునని, ఆయన ఎన్నో అద్భుతాలు చేసి చూపిస్తారనీ, అటువంటి నేత దొరకడం మనందరి అదృష్టం అన్నారు. తనలాంటి ఎందరో యువనేతలకు స్ఫూర్తినిచ్చే ఆ మహా నాయకుడు, లెజండరీ లీడర్ మరిన్ని సార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అలంకరించి మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలపాలని కోరుకుంటున్నానని చెబుతూ, శుభాకాంక్షలు తెలియచేసారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## 13న లోక్ అదాలత్



ఏలూరు సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి).. భీమడోలు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని కమిటీ చైర్పర్సన్ మరియు సివిల్ జడ్జి శ్రీమతి యస్.ప్రియదర్శిని నూతక్కి అన్నారు .రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలు మేరకు భీమడోలు కోర్టు పరిధిలోని దెందులూరు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాలకు సంబంధించిన కేసులు పరిష్కారం నిమిత్తం సెప్టెంబరు 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని మండలి లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్ మరియు సివిల్ జడ్జి శ్రీమతి యస్.ప్రియదర్శిని నూతక్కి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మండలి లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి యస్.ప్రియదర్శిని నూతక్కి మాట్లాడుతూ రాజీ యోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, చిట్ మరియు ఫైనాన్స్ కు సంబంధించిన కేసులు, టెలిఫోన్ బకాయిలు, పంచాయతీ పరిధిలోని ఇంటి మరియు నీటి పన్ను వివాదాలు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోబడిన సివిల్ కేసుల లోని కోర్టు ఫీజులను తిరిగి కోర్టు ఫీజు చెల్లించిన వారికి ఇవ్వబడుతుందిని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని డబ్బు సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. కేసులు పరిష్కారంలో సమస్యలు ఉన్న న్యాయవాది ద్వారా గాని నేరుగా గాని లేదా15100 ను అన్ని పని వేళలలో సంప్రదించవచ్చని తెలియజేశారు.

## భారీ అన్న సమారాధనలో పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్.

ఏలూరు సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి).. జంగారెడ్డిగూడెం పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ టి డి పి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పేరంపేట రోడ్డు చిన్న రామాలయం వద్ద గల వినాయకుని గుడి వద్ద, సాయి బాలాజీ టౌన్ షిప్ లో గల వినాయక మండపం వద్ద, పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,గుమ్మడి ప్రసాద్,9వ వార్డు అధ్యక్షులు సుంకర లక్ష్మణరావు, మరియూ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తమ్మిలేరు జలాశయానికి వరదనీరు



చింతలపూడి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి).. చింతలపూడి మండలంలోని తమ్మిలేరు జలాశయానికి వరదనీరు చేరుతుందని తమ్మిలేరు జలాశయం ఇరిగేషన్ ఏఇ లాజర్ బాబు తెలిపారు. తమ్మిలేరు జలాశయం ప్రస్తుత నీటిమట్టం 348.8 ఉండగా, ఇన్ఫ్లో 5700క్యూసెక్కులు ఉండగా 5000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తమ్మి లేరు జలాశయం పరివాహ ప్రాంతాలు ధర్మాజీగూడెం గొల్లపూడి లోపుడి బలివే, ఏలూరు జలాశయం చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అర్జీలు పరిష్కార తీరు పారదర్శకత,నాణ్యత ఉండాలి

- ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి నిర్ణీత గడువులోపుగా పరిష్కారం చెయ్యాలి.
- అర్జీలు రీ-ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలి.
- పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలు 253.
- జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి



ఏలూరు సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, యస్ డిసి కె.భాస్కర్, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటి, సర్వే సహాయ సంచాలకులు అన్సారీ, నగరపాలక కార్పొరేషన్ కమీషనరు ఏ.భాను ప్రతాప్ లు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫిర్యాదులు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదు దారులతో అధికారులు మాట్లాడితే వారికి కొంత ఊరట కలుగుతుందన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు ఎండార్సు చేసి పంపాలని,కాలయాపన చేస్తే ఫిర్యాదుదారులు అసంతృప్తి చెందుతారని ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని.**

చింతలపూడి మండలం యర్రగుంటపల్లికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ నా భూమికి సర్వే చేశారని, సర్వే కాఫీ ఇవ్వలేదని ఇప్పించాలని అర్జీని ఇచ్చారు, కలిదిండి మండలం కోడంగి చెందిన నిమ్మకాయల శ్రీనివాసరావు మా గ్రామ నాలువ వార్డు డ్రైను సౌకర్యం కల్పించాలని చాలా ఇబ్బందులు పడుతున్నామని పరిష్కారం చూపాలన్నారు, ఏలూరు మండలం సత్రంపాడుకు చెందిన చిలకమర్రి భార్గవి తల్లి,తండ్రులు లేరని, కష్టకాలంలో బియస్సి పూర్తి చేశానని ప్రస్తుతం బంధువుల ఇంట్లో ఆశ్రమం పొందుతున్నానని నాకు ఉపాధి కల్పించాలని కోరారు, ఉంగుటూరు మండలం చేబ్రోలుకు చెందిన పసుమర్తి కోటయ్య మాజీ సైనిక ఉద్యోగి మా సంపూర్ణ స్వాధీన హక్కు భక్తములలో గల వ్యవసాయ సాగు భూమిని నిషేధిత భూముల జాబితా 22 ఏ నుండి తొలగించుట కు ఉత్తర్వులు ఇప్పించ వలసినదిగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా కలెక్టరేటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణా కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దించాలి.




చింతలపూడి సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి).. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్%డ% కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) చింతలపూడి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మార్కెట్ యార్డ్ నందు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి చేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ బోర్డును పునరుద్దించాలని పెండింగ్లో ఉన్న 42 వేల క్లైమ్లను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టామని దాన్లో భాగంగా ఈరోజు చింతలపూడిలో భవన నిర్మాణ కార్మికుల చేత పోస్ట్ కార్డు ఉద్యమం ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది సభ్యత్వంతో కూడిన సంక్షేమ బోర్డును పరిరక్షిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి 14 మాసాలు కావస్తున్నా సంక్షేమ బోర్డుపై కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు తక్షణం సంక్షేమ బోర్డును పునరుదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చింతలపూడి భవన నిర్మాణ కార్మికులు జూపూడి వసంత కొలుకు పాము శ్రీను చంద్రు కృష్ణ బజార్ కృష్ణ వెంకటరమణ మాదాసు రాజారావు కొమ్మన గోపి తదితరులు పాల్గొన్నారు

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం సెప్టెంబర్ 02, మంగళవారం 2025



## సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమే

### -పెన్షన్లు పెంపిణీచేసిన టిడిపి కారగాని వేణు యాదవ్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 1(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్ లో పెన్షన్లకు ఆద్యుడు ఎన్టీఆర్ అని టిడిపి 35వ వార్డ్ ఇంచార్జ్ కారగాని వేణు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1 ఉదయం నుండి ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా ఏపీలో అధిక శాతంలో పెన్షన్లు పంపిణీ జరుగుతుందని వైసిపి హయాంలో మాదిరిగా పెన్షన్ పెంపులో మోసం చేయలేదు అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు చేసిందని పేర్కొన్నారు. పెన్షన్ విషయలో సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించండని అన్నారు. పూర్తి వికలాంగతో ఉన్నవారికి 15000 వరకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కరాగాని వేణు, వార్డ్ ప్రెసిడెంట్ నక్కెళ్ళ హరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**కూనవరం, సెప్టెంబర్ 1 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

లింగాపురం పంచాయతీ తాళ్ల గూడెం గ్రామం, రేగులపాడు పంచాయతీ బొజ్జరాయిగూడెం గ్రామల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోడే మధుసూదన్ రావు పాల్గొని మాట్లాడుతూ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం ద్వంద్వ ధ్యేయాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ప్రతి లబ్ధిదారుని చేరుకునేలా సేవలు అందిస్తున్నామని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ ఆదేశాలు మేరకు కూటమి నాయకులు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోసం రాము, సోడే ధనలక్ష్మి, యూనిట్ ఇన్చార్జి మోసం రామారావు, బూత్ ఇన్చార్జి సోడా వీరభద్రం, గడ్డల భీమయ్య, కాక మహేష్, బొగ్గ నాగిరెడ్డి, కుంజ వెంకట సుబ్బు, పెద్దారపు అక్కయ్య బాబు, కొండయ్య వంటి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెన్షన్ పంపిణీపై ఆనందం వ్యక్తం చేస్తూ టీడీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉల్లి రైతులను ఆదుకోవడానికి వ్యాపారులు ముందుకు రావాలి

### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఉల్లి రైతులను ఆదుకోవడానికి హెూల్ సేల్ వ్యాపారస్తులు ముందుకు రావాలని, రైతులను ఆదుకోవలసిన కనీస బాధ్యత వ్యాపారులపై ఉందని అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉల్లి మార్కెట్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఉల్లి నాణ్యతను స్వయంగా పరిశీలించి వ్యాపారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను మానవతా దృక్పథంతో నష్టకాలంలో ఆదుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మంచి ధరకు రైతుల నుంచి ఉల్లిపాయలు కొనుగోలు చేయాలని, కర్నూలు, నంద్యాల ఉల్లిపాయలు అకాల వర్షాలు కారణంగా కొంత దెబ్బతిన్నాయని, స్థానిక హెూల్ సేల్ వ్యాపారులు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. స్థానిక ప్రజలు సోలాపూర్, మహారాష్ట్ర ఉల్లిపాయలను ఎక్కువగా వాడటం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా వీటిని కూడా వినియోగించాలని, అలాగే ప్రైవేటు కళాశాలల, పాఠశాలల హాస్టల్స్ వంటకాలలో వినియోగించేలా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలలో వినియోగించేందుకు సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉల్లి పంట కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులకు మనమందరం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఉల్లి మార్కెట్ హెూల్ సేల్ వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల అన్న సమరాధన

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ టి డి పి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పేరంపేట రోడ్డు చిన్న రామాలయం వద్ద గల వినాయకుని గుడి వద్ద, సాయి బాలాజీ టౌన్ షిప్ లో గల వినాయక మండపం వద్ద, పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్న సమరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,గుమ్మడి ప్రసాద్,9వ వార్డు అధ్యక్షులు సుంకర లక్ష్మణరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

### టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వ శ్రీనివాస్



**ఎటపాక, సెప్టెంబర్ 1(తెలుగు రాష్ట్రం విలేఖరి):**

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎటపాక పంచాయతీలోని చెన్నంపేట, చంద్రంపాలెం, బొజ్జిగుప్ప, మేడువాయి, రాయిగూడెం, లయన్స్ నగర్, రాజుపేట, తునికిచెరువు గ్రామాల్లో సోమవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరుగుతూ అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వ శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ముమ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా మహిళల అభ్యున్నతే ధ్యేయంగా సౌకర్యార్థం సీఎం చంద్రబాబునాయుడు మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారన్నారు. రైతన్నల సంక్షేమం కోసం భరోసా కల్పించి అన్నదాత పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని తామంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్,వీఆర్వో రామ్మూర్తి , పసుపులేటి రాంబాబు , అనుగోజు మురళి, తుర్రం సూర్యం, ఊకె ముత్తయ్య , గుండు సీతారాములు , లావుడ్య రవి , తాటి వీరస్వామి సామ్యా , వార్డ్ సభ్యులు సీసం వెంకటేష్, ఊకె రవి, కాకా చిన్నక్క, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీషా దేవి చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం




**కూనవరం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

దూగుట్ట గ్రామం వద్ద గోదావరి నది వద్ద ఉన్న నూతన విద్యుత్ లైన్ వద్ద రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ చిత్రపటానికి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. 1965వ సంవత్సరంలో లోతట్టు ప్రాంతంలో వ్యవసాయ పొలాలలో విద్యుత్ లైన్ వెయ్యడం జరిగింది. అప్పటి నుండి దాదాపుగా 55 సంవత్సరాలుగా అదే విద్యుత్ లైన్ కొనసాగిస్తున్న పరిస్థితి గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఈ సమస్య పరిష్కరించలేదు. 2020 2022 సంవత్సరాలలో వచ్చిన గోదావరి వరదలకు దాదాపుగా 22 రోజులు విద్యుత్ సౌకర్యం లేకుండా పోయిన పరిస్థితి. దానికి కారణం 33 కేవీ విద్యుత్ లైన్ లోతట్టు ప్రాంతం లో గోదావరి నదికి దగ్గరగా ఉండడం వలన భద్రాచలంలో 43 అడుగులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన తర్వాత ఈ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసే పరిస్థితి ఉండేది. ఇలా శబరి నది గోదావరి నది కలిసే సంగమ ప్రదేశానికి ఈ గ్రామాలు దగ్గరగా ఉండడం వలన ఈ గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రంపచోడవరం కూటమి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ వద్దకు ఈ సమస్యను తీసుకువెళ్లి సమస్య తీవ్రతను వివరించిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో మాట్లాడి 25 లక్షల రూపాయలు మంజూరు చేసి నూతన విద్యుత్ లైన్ వారం రోజుల్లో వేయించి ఈ గ్రామాల ప్రజలకు ఇన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఈ గ్రామాల ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కొక్కిరేణి ఆదినారాయణ, కాచవరం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు గడేసుల సత్యనారాయణ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లి హరీష్, యూనిట్ ఇంచార్జ్ చింతం సాయి కిరణ్, బూత్ ఇంచార్జ్ దగ్గుబెల్లి వినోద్, సీనియర్ నాయకులు నలగొర్ల రాజు, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, తెలుగు యువత నాయకులు వీరబాబు, జంపన్న రంజిత్ చరణ్, మేడి ప్రవీణ్, జనసేన నాయకులు యన్న కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గ్రీవిన్స్‌కు 64 దరఖాస్తులు

**రంపచోడవరం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా. సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్,ఐటీడీఏ ఏపీఓ జనరల్ డిఎన్వి రమణ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఈ వారం సుమారు 64 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,డి ఎల్ డి ఓ కె.కోటేశ్వరరావు,పి హెచ్ ఓ దేవదానం,ఎడీఏ కె.సావిత్రి,ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు,గాబ్రియల్, సుబ్బయ్య,తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని ఎం.సావిత్రి,ఉపాధి హామీ పథకం ఏపీడి బి. సత్యనారాయణ,డిప్యూటీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ,చైతన్య, రామచంద్ర మూర్తి,మల్లికార్జున రావు, సుబ్బయ్య, భవాని, ఏఎంఓ విజయభాస్కర్, రమేష్, డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు,సూపర్డెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, సిడిపిఓ కె. ఉమా తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో తెలుగు ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రంలో కలపాలి

### రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 1(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**



మద్రాస్ - హైదరాబాద్ లను అభివృద్ధి పరిచిన ఆంధ్రులకు నేడు రాజధాని లేకపోయిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు. తమిళనాడు రాజధాని నాటి చెన్నపట్నం (మద్రాస్) (చెన్నై)ను ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసి జాతీ సమగ్రతను, ప్రజాస్వామ్యక విలువలను కాపాడాలి . ఆంధ్ర తెలుగు వారి రాజకోటగా నాడు అభివృద్ధి పరిచిన ప్రస్తుత చెన్నై ప్రాంతంపై ఆంధ్రులకు మాత్రమే సర్వ హక్కులు వున్నాయి అని 1956 లో జరిగిన విభజనకు సంబందించి నాటి చెన్నపట్నం నేటి చెన్నై ను ఆ నాటి తమిళ సర్కార్ ఆక్రమించి నిర్దాక్ష్యాణ్యంగా కర్నూల్ రాజధాని అంటు ఆంధ్రులను గెంటి వేసారు అని గుర్తుకు చేశారు ఆనాటి నుండి ఆంధ్రప్రదేశ్ కు బలమైన నాయకత్వ లోపం ప్రస్ఫుటంగా వుంటూనే వుంది . నేటికి మద్రాస్ నలుమూలల ఆంధ్ర మూలాలు, సాంప్రదాయాలు, ఆంధ్రుల శ్రమతో నిర్మించిన చారిత్రిక కట్టడాలు కనబడుతున్నాయి . నేడు భూత వైద్యుల పాలనతో తమిళనాడు పాలన కొనసాగుతున్నప్పటికి అక్కడ హిందూ ధర్మం వుందన్నా, పవిత్ర దైవ క్షేత్రాలు వున్నాయన్నా నాటి ఆంధ్రుల త్యాగాలు , చరిత్ర ప్రత్యేక్షంగా నేటికి కనపడుతూనే ఉన్నది అని తమిళనాడు ఒక దైవ శక్తి గల రాష్ట్రం అని , ఆ రాష్ట్రాన్ని రావణాసురుల సంతతి పాలించటం భారతదేశ సార్వభౌమాధికార ప్రతిష్టకు కళంకంగా బావించాలి అన్నారు. భారతదేశం కోహినూర్ వజ్రాన్ని కోల్పోయి ఎంత నష్టపోయిందో ఆంధ్రప్రదేశ్ మద్రాస్ ప్రాంతాన్ని కోల్పోయి అంత పెద్ద స్థాయిలో నష్టపోయిందని ఆయన ఆవేదన చెందారు. ఆ నాడు పొట్టి శ్రీరాములు, టంగుటూరు ప్రకాశం పంతులు త్యాగఫలంతో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి ఘోరమైన ద్రోహం ఆనాటి విభజన సమయంలోనే జరిగిందని ఆవేదన చెందారు.

## మన్యం కవి నూనె రమేష్‌కు తెలుగుతేజం పురస్కారం



**చింతూరు, సెప్టెంబర్ 1(తెలుగురాష్ట్రం విలేకరి):**

శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం - కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం- నరసరావుపేట- పల్నాడు జిల్లా లో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.దేశంలోని నలు మూలల నుండి తెలుగు కవులు హాజరయ్యారు. హజరైన కవులలో తెలుగు భాష తెలుగు సాహిత్య పరిరక్షణకు పాటుపడుతున్న కొందరిని తెలుగు తేజం పురస్కారంతో సత్కరించారు. మన్యం కవి నూనే రమేష్ చేస్తున్న సాహితీ సేవకు గాను స్తానిక శాసన సభ్యులు చెదలవాడ అజయ్ బాబు, రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు, శ్రీ శ్రీ కళావేదికా అంతర్జాతీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్ తెలుగు తేజం పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జి. ఈశ్వరి భూషణం, టి. పార్ధసారధి, గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూనే రమేష్ కి పురస్కారం దక్కటంపట్ల రమేష్ తల్లిదండ్రులు నూనే అజరయ్య శాంతి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. మండల నాయకులు నూనే రమేష్ ను అభినందించారు. మరిన్ని పురస్కారాలు పొందాలని అభిలషించారు.

## పట్టణంలో ఎన్.టి.ఆర్ భరోసా పెంక్షన్ పంపిణీ



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

పట్టణంలో కూటమి నాయకులు సామాజిక ఫెంక్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా కింద తెల్లవారుఝామునే లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పింఛన్లు అందిస్తున్నామని, సెప్టెంబర్ నెలలో "పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ "కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి అవ్వాతాతకు,వితంతువు,వికలాంగులకు, మరియూ పెంక్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే స్పౌజ్ విధానం ద్వారా తర్వాత నెల నుండి భార్యకు అందేలా విధానం రూపకల్పన చేసినందుకు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. వికలాంగుల పెన్షన్లు తీసేస్తున్నారని వైసీపీ పార్టీ అసత్య ప్రచారాలని నమ్మొద్దంటూ,అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇంటి వద్దనే అందించడం జరుగుతుందని అన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ల్ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు, రాష్ట్ర బి.సి. కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర్రావు, పెనుమర్తి రామ్ కుమార్,పాతూరి అంబేద్కర్,బొబ్బర రాజ్ పాల్,షేక్ ముస్తఫా, మద్దిపాటి నాగేశ్వరావు, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, కంపా రాజేంద్ర, కోనేటి చంటి, నంగులూరి జగత్ కుమార్, కరణం రాంబాబు, పాక నాటి కాశి, ఊదర సుబ్బారావు, కంఠమనేని సూర్యనారాయణ, పాలూరి లక్ష్మణ్రావు, మహ్మద్ రఫీ, కుందా కుమార్, కంచర్ల రమేష్, మిడతా సురేష్, పాకనాటి అంజిబాబు, వరికూటి ధర్మయ్య, నాయుడు శ్రీను, ఇతర వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కన్వీనర్‌గా పోలుమాటి



**గోపాలపురం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోలుమాటి నానిబాబు హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ కన్వీనర్ గా ఎంపికయ్యారు. మానవ హక్కులపై బాధ్యతగా ఉంటూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని నాని అన్నారు. నియోజకవర్గంలో తనకు తెలియ వచ్చిన ఏ విధమైన మానవ హక్కులకు భంగం కలిగిన అదేవిధంగా అవినీతి నిర్మూలనకు అన్ని విధాల కృషి చేస్తానని నియోజకవర్గంలో ఎవరికైనా వారి హక్కులకు భంగం కలిగిన లేదా అవినీతికి గురైన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ జి అండ్ బి హ్యూమన్ రైట్స్ ఫౌండర్ గుండారెడ్డి మల్లికార్జున్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేషనల్ డైరెక్టర్ బయ్యపునేని వెంకటేశ్వర్లు, తూర్పుగోదావరి జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ తుపాకుల వెంకన్న బాబు, వైస్ చైర్మన్ పిల్లి కాంతారావు, తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, ఏలూరు జిల్లా చైర్మన్ కొండా రమేష్ తదితరులు నానికి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలవరం నియోజకవర్గంలో 750 కొత్త పెన్షన్లు
### మొత్తం 43,999 మందికి లబ్ధి



**పోలవరం, సెప్టెంబర్ 1(తెలుగురాష్ట్రం విలేకరి):**
పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా మళ్లీ మాట్లాడుతూ కోటమీ ప్రభుత్వం అధిక సంఖ్యలో అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేస్తుంది. పేదల ముఖాల్లో చిరునవ్వు లు పూయించడం మాకు ఎప్పుడు ఆనందాన్నిస్తుంది. ఈ క్రమంలో పోలవరం నియోజకవర్గంలో నూతనంగా 750 పెన్షన్లు మంజూరు అయ్యాయి, దీంతో మొత్తం 43,999, మంది లబ్ధిదారులు ప్రతినెల పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే తాము చేపట్టిన ప్రతి పథకానికి మూలం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానికులు పెన్షన్ల సంఖ్య పెరగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అతి తక్కువ ధరలతో బి.ఎస్.ఎన్.ఎల్ సేవలు



**పోలవరం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేకరి):**
అతి తక్కువ ధరలతో వినియోగదారులకు సేవలందించడమే ధ్యేయంగా బిఎస్ఎన్ఎల్ ముందుకు సాగుతుందని ఏలూరు జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వయజరి కమిటీ సభ్యులు కరిబండి నాగరాజు అన్నారు. సోమవారం పోలవరం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ పవన్ కుమార్ కు బిఎస్ఎన్ఎల్ ద్వారా ఉచితంగా ల్యాండ్ ఫోన్, ఫైబర్ నెట్ కనెక్షన్ ను బిఎస్ఎన్ఎల్ సిబ్బందితో కలసి అందిచడం జరిగింది. పోలవరంలో ఇప్పటికే బిఎస్ఎన్ఎల్ 5జి అందుతుంది అన్నారు. అది కూడా వేరే నెట్వర్క్ కన్నా చాలా తక్కువ ధరలకే అందించడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే ఇతర నెట్వర్క్ ల నుండి బిఎస్ఎన్ఎల్ కనెక్షన్లకు ఎక్కువ మంది వస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కూడా తక్కువ ధరలకు వచ్చే బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ కనెక్షన్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.టి.ఓ సుధీర్ కృష్ణ, జె.ఈ బ్రహ్మానందం, టిప్ ఓనర్ నందమూరి వెంకటరమణ, పోలవరం టెక్నీషియన్ శ్యామ్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ అభ్యున్నతికి కృషి చేద్దాం



**ఆలమూరు, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
వైఎస్ఆర్సీపీ అభ్యున్నతికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసీ రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దామని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఇటీవల పార్టీ అనుబంధ విభాగమైన రాష్ట్ర మేధావి ఫోరమ్ కార్యదర్శిగా నియమితులైన మండలంలోని పెనికేరుకు చెందిన కొడమంచిలి హరీష్ మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని ఆయన నివాసమైన గోపాలపురంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రతిష్టాత్మక మేధావి ఫోరమ్ కార్యదర్శిగా నియమితులైన హరీష్ కు పార్టీ కండువా కప్పి అభినందించారు. పార్టీ అనుబంధ విభాగాలన్నీ చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వ వైఫల్యాల పట్ల అనునిత్యం పోరాడాలని పిలుపు నిచ్చారు. మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, నాగ మోహన్ రెడ్డి, జి.ధనుంజయ్, గుత్తుల శ్రీనివాస్ , గుత్తుల జయరాజు, జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చే సీఎం రిలీఫ్ చెక్కు అందజేత



**సామర్లకోట, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
సామర్లకోట మండల హుసేన్ పురం గ్రామానికి చెందిన చల్లా లక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక స్తోమత లేక సాయం కోసం అర్థించగా ఎమ్మెల్యే చినరాజప్ప సిఫార్సుతో సీఎం సహాయనిధి రూ.49,920 మంజూరైంది. ఆ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ పురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లా బుజ్జి,గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత చంద్రబాబు
### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



**పోలవరం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేకరి):**
చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యి 30 ఏళ్లు అయిన సందర్భంగా బుట్టాయగూడెం మండలం బుసరాజు పల్లి నియోజవర్గ క్యాంప్ కార్యాలయం నందు జరిగిన పాత్రికేయుల సమావేశంలో పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడారు. దేశంలోనే సంచలనం ప్రజల వద్దకు పాలన, ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యం.. జన్మభూమి కార్యక్రమం,ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం,బాలికా విద్యకు ప్రాధాన్యం - మహిళలకు దీపం పథకం,కులవృత్తులకు గౌరవం- బిసిలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు,బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు,తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు,విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన,ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ- గ్రామగ్రామాన రోడ్లు, ఐటీ కి ప్రాధాన్యత -హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు, విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు, విద్యా రంగంలో మార్పులు - 1.80 లక్షల టీచర్ల నియామకం-నాలెడ్జ్ ఎకానమీకి నాంది, స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం- దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం, డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం,స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం,అన్నా క్యాంటీన్ లు,రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, అన్నదాతకు అండ- రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం,నదుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు,రియల్ టైం గవర్నెన్స్ %-% పారదర్శక పాలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని తెలిపారు ఈ కార్యక్రమంలో చాప రవి, కొవ్వసి శ్రీను, ముచ్చిక, కృష్ణ, కారం సురేష్, సొంద్రు బాబురావు, మడకం శ్రీను పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జిల్లాను ఏర్పాటు చేయాలి : -బంజారా భజరంగీ భేరి




**టీ.నర్సాపురం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి)**
బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో చింతలపూడి మండలంలోని నామవరం, పంతంగుల గూడెం, రేచర్ల, వెంకటా పురం గ్రామాల్లో శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరును అనంతపురం జిల్లాకు పెట్టాలని పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. నామవరం సంఘం అధ్యక్షులు మూడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలకు స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు, సామాజిక, ఆధ్యాత్మిక, రాజకీయ రంగాల నాయకుల పేర్లను పెట్టారని అదే సాంప్రదాయంను అనుసరించి ప్రపంచవ్యాప్తంగా 20కోట్ల మంది గోర్ బంజారాల చేత ఆరాధింపబడుతున్న శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరును అనంతపురం జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రేచర్ల కమిటీ అధ్యక్షులు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పుట్టిన సేవాగడ్ ఉన్న అనంతపురం జిల్లాకు సేవాలాల్ జిల్లాగా చేయాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బంజారా గ్రామాల నుండి వేలాది పోస్ట్ కార్డులను రాస్తున్నామని అన్నారు. పంతంగుల గూడెం కమిటీ ఉపాధ్యక్షులు ధరావత్ ఉమేష్ చంద్ నాయక్ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన గిరిజన బంజారాలకు సామాజిక న్యాయం చేసి, బంజారాల చరిత్రకు, సంస్కృతికి ఈ రాష్ట్రంలో ఒక గుర్తింపును, హోదాను ఇవ్వడానికి సేవాలాల్ మహారాజ్ జిల్లాను ఏర్పాటు చేయాలని అన్నారు. వెంకటాపురం గ్రామ బంజారా నాయకులు హాలోత్ రామారావు నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాల ఆత్మ గౌరవం కోసం సేవాలాల్ జిల్లాను సాధించే వరకు మా పోరాటం ప్రభుత్వంతో వివిధ పోరాటాల రూపంలో చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్, ఆయా గ్రామాల సంఘ నాయకులు హనుమంతు నాయక్, ప్రేమ్ చంద్ నాయక్, కృష్ణ నాయక్,వేణు గోపాల్ నాయక్, లక్ష్మి బాయి, పుష్పావతి బాయి, శివ నాయక్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పోస్ట్ కార్డుల ఉద్యమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తుంది
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 1 (తెలుగురాష్ట్రం విలేకరి):**
తాడేపల్లిగూడెం పట్టణంలోని సవిత్రుపేటలో డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఎప్పటిలానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 2,26,513 మందికి రూ.97.58 కోట్లు ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీకి మంజూరు చేయడం జరిగిందన్నారు. గత కొద్ది నెలలుగా జరుగుచున్న రీ వెరిఫికేషన్ లో భాగంగా ఆరోగ్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లను తొలగించలేదని వెల్లడించారు. తనిఖీలో భాగంగా కొంతమందికి నోటీసులను జారీ చేయడం జరిగిందని, వారు 30 రోజులు లోగా అప్పీల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లను అందజేయడం జరుగుచున్నదని, లబ్ధిదారులు ఎంతో కొంత భవిష్యత్తు అవసరాల కోసం మదుపు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుకకు బిజెపి నాయకుల అభినందనలు



**తణుకు, సెప్టెంబర్ 1(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ముళ్ళపూడి రేణుక భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయిన సందర్భంగా బిజెపి నాయకులు అభిమానులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమలో అధ్యక్షులు పట్టణ బొల్లాడ నాగరాజు, పట్టణ జనరల్ సెక్రటరీ ఆర్ అనుకుమార్, ప్రధాన కార్యదర్శి బుద్దాల రాజ్యలక్ష్మి, పట్టణ కార్యదర్శి బడేటి సాయిరాం, పట్టణ ఉపాధ్యక్షులు కసిరెడ్డి మణిదీప్, పట్టణ ఉపాధ్యక్షులు ఆత్మకూరు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మంగరాతి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పిల్లి శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా అద్యక్షులు పూలమాల వీరభద్రం, కొడమంచిలి జితేంద్ర, వెంకటరెడ్డి, కరాశి శివప్రసాద్, కుప్పాల సుబ్బారావు, వీరభద్రయ్య, మారిశెట్టి అజయ్, సాధనాల నాగేశ్వరరావు, బిరుదుకోట శ్రీనివాసరావు, నూకల నాగేంద్ర, కొమ్మిరెడ్డి నాగేశ్వరరావు, ఎన్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరికి ముళ్ళపూడి రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

## నీట మునిగిన వరి పొలాలు ఆందోళనలో రైతులు



**పోలవరం, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేకరి):**
పోలవరం మండలంలో ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో గోదావరి వరదలు ఉద్ధృతంగా పోటెత్తుతున్నాయి. వరద నీటి ఒత్తిడికి పోలవరం కడెమ్మ స్లూయిజ్ వద్ద గోదావరి నీటి మట్టం పెరిగింది. దీంతో పోలవరం నుంచి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న పొలాలు నీట మునిగాయి. అటు ఎర్రకాలువలో నీరు నిలిచిపోవడంతో రైతులు రెండు నెలల క్రితం వేసిన వరి నారు బాగానే ఉంది అనుకున్న సమయంలో ఎర్రకాలువలో పొలాలు నీట మునిగాయి. వరద నీరు గోదావరి నది ఒడ్డున కడమ స్లూయిజ్ వద్ద గోదావరి వరద పోటు ఎత్తడంతో ఎర్ర కాలవ నీరు వెనక్కి రావడంతో పొలాలు జలమయమయ్యాయి. వరి పొలాలు నీటమునగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

## మురుగునీటి గుంటల్లో ఆయిల్ బాల్స్



**అంబాజీపేట, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో దోమల నివారణలో భాగంగా మురుగు నిలువ ఉండిపోయి ఎటు కదలని గుంటలలో పంచాయతీ శానిటేషన్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, డిప్యూటీ ఎండిఓ కే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కేవివి సత్యనారాయణ, యాగన్ కోటయ్య, శానిటరీ మేస్త్రి పి. రాంబాబు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి కి ఎమ్మెల్యే బొలిశెట్టి కృషి అభినందనీయం
### జిల్లా కలెక్టర్ నాగరాణి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్1 (తెలుగురాష్ట్రం విలేకరి):**
ఆరోగ్యవంతమైన పట్టణంగా రూపుదిద్దేందుకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు.సోమవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి కడగట్ల 32 వ వార్డులో నిర్మాణంలో ఉన్న సెమీ ఆసియన్ స్విమ్మింగ్ పూల్, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, హౌసింగ్ బోర్డ్ లోని ఖాళీ స్థలం రైతు బజార్ ఏర్పాటుకు, గొల్లగూడెం చెరువు స్థలం టౌన్ హాల్ నిర్మాణానికి, శశి కాలేజీ పక్కన స్థలం క్రికెట్ స్టేడియం నిర్మాణానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఆట స్థలమును జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గతంలో వారు చేపట్టిన ప్రాజెక్టులను తిరిగి ఇప్పుడు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెం పట్టణాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలని వారి ఆకాంక్షకు జిల్లా యంత్రాంగం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. స్విమ్మింగ్ పూల్ పూర్తయితే పోటీలను కూడా నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. పట్టణంలో స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచడానికి వివిధ దాతల సహకారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకోవడం సంతోషించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, తహసీల్దార్ ఎం. సునీల్ కుమార్, స్థానిక జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.












# ఆడిట్ బృందానికి సన్మానం

**అమరావతి, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ఈ రోజు ఆప్కాబ్ కార్యాలయంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అధ్యక్షత సుధీర్ఘంగా బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాబార్డ్ సిజిఎం ఎం.ఆర్ గోపాల్, ఆప్కాబ్ ఎం.డి అర్ శ్రీనాథ్ రెడ్డి అప్కాబ్ బాంక్ సిజిఎం, జిఎం మరియు డిజిఎం లు పాల్గొన్నారు. ఈ బోర్డ్ సమావేశంలో పి ఎం సూర్యఘర్ సంబందించి అతి తక్కువ వడ్డీకి ఆప్కాబ్, డి సి సి బి మరియు పి ఎ సి ఎస్ (సహకార సంఘాల) ద్వారా ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే సహకార సంఘాల ద్వారా బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వాలని నిర్ణయించి దానికి అవసరైన ఆర్ధిక సహాయం కొరకు 1000 కోట్లు కేటాయించుటకు నిర్ణయించారు. నాబార్డ్ మరియు ఆర్ బి ఎఐ నియమాల ప్రకారం పలు పాలసి మాటర్లు ఆమోదించారు. ఈ సంధర్భంగా బాంకులో నాబార్డ్ ద్వారా జరుగుతున్న 32వ చట్టబద్దమైన తనిఖీలో పలు సందేహాలను బోర్డ్ సమావేశంలో తనిఖీ సిబ్బంది అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం అడిట్ బృందాన్ని సన్మానించారు.






# అభాగ్యులకు ఆసరా.. కూటమి

### టీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్

**చింతలపూడి, సెప్టెంబర్ 1 (తెలుగురాష్ట్రం విలేఖరి):** తెలుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెన్షన్ కార్యక్రమంలో... చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలోలి చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లు ఆపేసి ఈ కూటమి ప్రభుత్వం దివ్యాంగులను ఇబ్బంది పెడుతుందని ప్రతిపక్ష హోదా లేని జగన్ రెడ్డి %ు% బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ దుష్ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తిప్పికొడుతూ సాధారణ పింఛన్లతో పాటు అర్హులైన దివ్యాంగులందరికీ ఈరోజు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పించను దారులందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అనీష్ అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్లగిరి అచ్చయ్య,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, పడమటి సుబ్బారావు ,నాయకులు నక్క భాస్కరరావు,పోతురెడ్డిపల్లి జయరాజు, నక్క భూషణం,ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి కార్యదర్శి బోడ సాగర్,సురేంద్ర,పీక నాగేంద్ర,గుమ్మల్ల రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బాటపై కబ్జాదారుల కన్ను

### తమ కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్ ను ఆశ్రయించిన షేక్ లాలు.



**(బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్లపాలెం కు చెందిన షేక్ లాలు తన సమస్యను అర్జీ రూపంలో జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండల కేంద్రంలో జామ్ జామ్ టీ స్టాల్ పక్కన లాలు గృహానికి ప్రభుత్వం రాకపోకలకు ఏర్పాటు చేసిన రహదారిని అక్కడున్న కొందరు వ్యక్తులు దాన్ని ఆక్రమించుకొని తన ఇంటికి దారి లేకుండా చేశారని లాలు ఆరోపించారు. లక్షల రూపాయలు అప్పు చేసి తాను ఏర్పాటు చేసుకున్న గృహానికి వున్న ప్రభుత్వ బాటను కబ్జాకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని షేక్ లాలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జరిగిన దురాక్రమణ పై సమగ్ర విచారణ జరిపి తమక కుటుంబానికి న్యాయం చేయాలనీ ఫిర్యాదులో పేర్కొన్నట్లు లాలు తెలిపారు

# ఎన్సీఎస్ పోర్టల్‌లో ఉద్యోగ ఖాళీలను తప్పనిసరిగా ప్రకటించాలి - కలెక్టర్




**(బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ సంస్థలు తప్పనిసరిగా నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ నియామకర్తలుగా నమోదు చేసుకుని తమ ఉద్యోగ ఖాళీలను పోర్టల్లో ప్రకటించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. కేంద్ర కార్మిక %ు% ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రారంభించిన ఈ ఎన్సీఎస్ పోర్టల్ ఉద్యోగదారులు మరియు ఉద్యోగార్థులను కలుపుతూ డిజిటల్ వేదికగా పనిచేస్తుంది. అదేవిధంగా, కెరీర్ కౌన్సిలింగ్, వృత్తి మార్గదర్శకత్వం, ఉద్యోగ మేళాలు వంటి సౌకర్యాలు కూడా అందిస్తోంది. అన్ని ఉద్యోగ ఖాళీల ప్రకటనలు ముందుగా ఎన్సీఎస్ పోర్టల్ లోనే నమోదు చేయాలని, తరువాతే పత్రికలు లేదా ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. దీని వలన పారదర్శకత పెరగడం తోపాటు ఉద్యోగార్థులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, కార్మిక, కమర్షియల్ టాక్స్ శాఖల వంటి సంబంధిత విభాగాలు తమ పరిధిలోని ప్రైవేట్ సంస్థలకు మార్గదర్శకత్వం ఇవ్వాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించి, బాపట్ల జిల్లా యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందించడానికి అన్ని ఉద్యోగదారులు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### జాతీయ ఉపాధి హామీ పనులలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన నగరం మండలం పిట్టలవానిపాలెం మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేసిన - డా పర్రె కోటయ్య.

**( బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** నగరం మండలం పిట్టల వానిపాలెం మండలానికి సంబంధించి జాతీయ ఉపాధి హామీ పని పథకంలో జరిగిన ప్రజా ధనం దుర్వినియోగంపై జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్రె కోటయ్య సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. డాక్టర్ పర్రె కోటయ్య మాట్లాడుతూ.... సిరిపూడి చిన్నమట్లపూడి కాజీ పాలెం గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పని పథకంలో దొంగ మచ్చర్లు వేసి ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు హైదరాబాదులో నివసిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులకు ప్రభుత్వ నిధులు లక్షలకు పైగా దారి మళ్లించినట్లు తెలిపారు. జరిగిన అవినీతి గురించి పూర్తి ఆధారాలతో ఎంపీడీవోకి తెలియజేసిన నేటికీ చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు డా కోటయ్య తెలిపారు. కొద్దిరోజుల క్రితం పెద్దపల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పని పథకంలో అవినీతిని గౌరవ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినప్పుడు వారు విచారణకు ఆదేశించి సదరు అధికారిని సస్పెండ్ చేసారని అందుకు జిల్లా కలెక్టర్ కు డాక్టర్ కోటయ్య ధన్యవాదాలు తెలిపారు. సిరిపూడి,చిన్నమట్లపూడి, కాజీ పాలెం ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం సంబంధించిన విషయాన్ని గౌరవ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా... గౌరవ జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు డా. కోటయ్య తెలిపారు



# చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం - జిల్లా ఎస్పీ

**( బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 57 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచారించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ ఏ.నాగేశ్వరరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బీచ్‌లో బుద్ధుని విగ్రహం పెట్టాలి

### బాపట్ల జిల్లా కలెక్టర్ కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ వినతి



**(బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ లో గౌతమ బుద్ధుని భారీ విగ్రహాన్ని నెలకొల్పాలని గౌతమ బుద్ధుని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుద్ధిష్టు దోవా రమేష్ రాంజీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య లు బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళి కి సోమవారం మీకోసం లో అర్జీని అందజేశారు. సూర్యలంక బీచ్ సముద్ర తీర ప్రాంతంను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 97.50 కోట్ల రూపాయలను కేటాయించి సెప్టెంబర్ 25 నుండి బీచ్ ఫెస్టివల్ ను 3 రోజులపాటు నిర్వహిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించడం హర్షణీయమన్నారు. సూర్యలంక బీచ్ ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారితే ఆంధ్రప్రదేశ్ నుండే కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు సూర్యలంక బీచ్ కు తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. పాత అమరావతి కృష్ణానది ప్రాంతంలో గౌతమ బుద్ధుని భారీ విగ్రహాన్ని నెలకొల్పిన రీతిలో సూర్యలంక బీచ్ తీరం లేదా అభివృద్ధి ప్రాంతం లో అదే రీతిన గౌతమ బుద్ధిని భారీ విగ్రహాన్ని నెలకొల్పిన యెడల సూర్యలంక బీచ్ మరింత శోభనీయతను సంతరించుకుని దేశ పర్యాటకులే కాకుండా విదేశీ బుద్ధిష్ట్ లను కూడా ఆకర్షించేటువంటి అవకాశం కలుగుతుందని కలెక్టర్ కు వివరించారు. స్పందించినటువంటి జిల్లా కలెక్టర్ జి వెంకట మురళి పర్యాటక శాఖ జిల్లా అధికారికి తగిన చర్యల కోసం ఆదేశించారని తెలియజేశారు.



# దత్తుడు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే అయితాబుత్తల

**అమలాపురం, సెప్టెంబర్ 1 తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** భట్నవిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ మాండలీక సుబ్రహ్మణ్య శర్మ (దత్తుడు) గారి పుట్టినరోజు సందర్భంగా భట్నవిల్లిలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, %ఇజమీా% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, పుల్లయ్య నాయుడు, మంథా ఫణి, నల్లా చిట్టి మరియు తదితరులు పాల్గొన్నారు



# ఎస్పీ ఆదేశాలు బేఖాతర్..

### నిమజ్జనం లో యదేచ్ఛగా డీజే సౌండ్ తో ఊరేగింపు



**( బాపట్ల జిల్లా న్యూస్ 01,తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలను పోలీసులు బేఖాతరు చేస్తున్నారు. జిల్లాలోని గణేష్ నిమజ్జన కార్యక్రమాలలో డిజె సౌండ్ సిస్టం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినా వినాయకుడి విగ్రహ నిమర్జనం సమయంలో భారీ శబ్దాలతో డీజే సౌండ్ సిస్టమ్స్ నిర్వహిస్తూ.. బాణాసంచి కాలుస్తూ..మద్యం మత్తులో ఊగుతూ.. డాన్సులు వేయటం.. అధికార యంత్రాంగం చూసి చూడనట్లు ఉండటం పలు విమర్శలకు దారితీస్తుంది. జిల్లా అధికారి కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారంటే...అది ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశమేనని..ఇకనైనా అధికారులు వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాలు కచ్చితంగా అమలు అయ్యేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌ని కలిసిన బివిఎస్ రెడ్డి.



**చింతలపూడి సెప్టెంబర్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపి అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బెంగళూరు ఎయిర్పోర్టులో మర్యాదపూర్వంగా కలసిన చింతలపూడి నియోజకవర్గ లింగపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత బివిఎస్ రెడ్డి ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి .ఏలూరు జిల్లా,చింతలపూడి నియోజకవర్గం రాజకీయ ల గురించి బివిఎస్ రెడ్డి తో పలు విషయాలను చర్చించి తెలుసుకోవడం జరిగింది. ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి, బివిఎస్ రెడ్డి మధ్య పార్టీ గురించి,రాజకీయ విషయాలను చర్చించుకోవడం జరిగింది.

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ప్రగతి ప్రధాత.. చంద్రబాబు

- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ
- దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు
- పేదల సంక్షేమమే లక్ష్యంగా సంస్కరణలు
- ప్రజల వద్దకే పాలనతో స్వర్ణయుగం

(తెలుగు రాష్ట్రం ప్రతినిధి స్పెషల్ స్టోరీ)

1995 ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నవంబర్ 1న "ప్రజల వద్దకు పాలన" అనే మహోన్నత కార్యక్రమంతో రాష్ట్రంలో నూతన ప్రగతికి బాటలు వేశారు. ఈ కార్యక్రమం దశాబ్దాలుగా కార్యాలయాలకే పరిమితమైన పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చి, పారదర్శకత, ప్రజాకేంద్రీకరణను సాధించింది. ఈ కార్యక్రమంతో ప్రజా సమస్యలను నేరుగా వినడానికి, పరిష్కరించడానికి అస్కారం ఏర్పడింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధికారులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించి నిజమైన ప్రజా పాలనకు నాందిపాలికారు.

## జన్మభూమితో గ్రామగ్రామన వెలుగులు:

1997 జనవరి 1 జన్మభూమి కార్యక్రమంతో చంద్రబాబు గారు ఉమ్మడి రాష్ట్రంలో శ్రమదానం, సమగ్ర గ్రామీణాభివృద్ధి, మైక్రో-ప్లానింగ్ను ప్రోత్సహించారు. రాష్ట్రాఅభివృద్ధికి ఈ కార్యక్రమం ఉపయోగపడింది. జన్మభూమితో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి సదుపాయాలు అవసరమో గుర్తించి.. వాటిని పరిష్కరించారు. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేసింది. పంచాయతీలను బలోపేతం చేసింది. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లతో జన్మభూమి 2.0 కి శ్రీకారం చుట్టబోతున్నారు.

## ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం:

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు 1996లో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా చైతన్యంతో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛత, పచ్చదనాన్ని పెంపొందించారు. ప్రజలలో పర్యావరణ అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణ కొత్తబాటలు వేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పల్లెల నుంచి పట్టణాల వరకు పర్యావరణాన్ని సంరక్షణకు తోడ్పడుతున్నారు.

## కులవృత్తులకు గౌరవం - బీసీలకు ఆదరణ పథకం:

సమాజంలో బీసీలు సంప్రదాయంగా తమ కులవృత్తులను సాంకేతికత, యాంత్రీకరణ, జీవన విధానాల ద్వారా కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన "ఆదరణ పథకం" బీసీ వర్గాలకు ఆర్థిక బలాన్ని చేకూర్చింది. ఆదరణ పథకంతో సబ్సిడీకి పనిముట్లను అందించి వారి వృత్తులను కాపాడి జీవితాలను బాగు చేశారు. ఇప్పటివరకు 1995 -2004 మధ్య ఆదరణ 1, 2014-19 మధ్య ఆదరణ 2ను విజయవంతంగా అమలు చేసి రూ.వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులవృత్తులకు ప్రాణం పోశారు. 2024లో ఆదరణ 3 శ్రీకారం చుట్టి మరింత మెరుగైన పనిముట్లను సబ్సిడీ ద్వారా బీసీలకు అందజేసి బీసీల అపద్బాంధవుడిలా చందన్న నిలిచారు.

## ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు:

షెడ్యూల్డ్ కులాల రక్షణ, వారి అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారు. "పున్నయ్య కమిషన్" సూచలను అమలు చేసి ఎస్సీల రక్షణకు ఒక నిర్దిష్ట కమిషన్ ఏర్పాటు చేశారు. ఎస్సీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఎస్సీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, హాస్టళ్ల నిర్మించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు చేశారు.

## బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలపరిచే దిశగా చంద్రబాబు గారు కీలకమైన సంస్కరణలు చేపట్టారు. గ్రామ సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కౌన్సిల్, కార్పొరేషన్ లాంటి స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం వాటా లభించింది. దేశవ్యాప్తంగా మహిళలకు 33% రిజర్వేషన్ అమలులో ఉన్నా, ఆంధ్రప్రదేశ్లో దీన్ని 50% వరకు పెంచారు. ఈ నిర్ణయాలతో వెనకబడిన వర్గాలు, మహిళలు చట్టసభల్లో వారి గొంతును బలంగా వినిపించేందుకు చంద్రబాబు గారు దోహదపడ్డారు. 7. నేటి విద్యుత్ వెలుగులు విజన్ 2020... విజన్ 2029 ఫలితాలే:

1947 నుండి 1996 వరకు 49 ఏళ్లలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కేవలం 5 వేల మెగావాట్లు మాత్రమే.మొదటి దశ విద్యుత్ సంస్కరణలతో 2004 నాటికి5 వేల మెగావాట్ల ఉత్పత్తి, 2014-19 మధ్య మరో 10 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చంద్రబాబు గారి విద్యుత్ సంస్కరణల ద్వారా సాధ్యమైంది. మిలుగు విద్యుత్తో ఉచిత విద్యుత్ ఇవ్వడానికి సాధ్యమైంది. ఇవన్నీ విజన్ 2020, విజన్ 2029 ఫలితాలకు నిదర్శనాలు.

## పట్టిసీమ - పోలవరం - నదుల అనుసంధానం

**16నెల్లోనే పట్టిసీమను నిర్మించి గోదావరి కృష్ణా నదులను అనుసంధానించి....**

దేశంలోనే తొలిసారి చంద్రబాబు చరిత్ర నదుల అనుసందానంతో సృష్టించారు.పట్టిసీమనుఒట్టిసీమ అన్న జగన్ ముఠానే తర్వాత ఫలితాలను చూసి ముక్కున వేలేసుకుంది.పట్టిసీమ వల్ల కృష్ణాడెల్టాలో రూ.60 వేల కోట్ల విలువైన ధాన్యం పంటలు దిగుబడులు సాధించాం. పట్టిసీమ వల్ల రాయలసీమకు అధికంగా సాగునీటి సరఫరా సాధ్యమైంది.పోలవరం ప్రాజెక్ట్ ను రికార్డ్ టైంలో 72 శాతం పనులు పూర్తి చేశారు. 2014 - 2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మొత్తం రూ.7 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేయగా, అందులో సాగునీటి ప్రాజెక్టులపై రూ.71 వేల కోట్లు ఖర్చు చేసింది.పోలవరం పూర్తి అయితే నదుల అనుసంధానంతో కరువు రహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఉండేది. 9. విజన్ 2020 తో విద్యా విప్లవం... మానవ వనరుల అభివృద్ధి:

ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020 ద్వారా చంద్రన్న విద్యా విప్లవానికి నాంది పలికారు. ఒకకిలోమీటర్ కుఒకప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకు ఒక ప్రాథమికోన్నతపాఠశాల, ఐదు కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల, మండలానికొక ఇంటర్మీడియట్ కాలేజి, రెవెన్యూ డివిజన్




కు ఒక ఇంజనీరింగ్ కాలేజి, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, 54 ఇంజినీరింగ్ కాలేజీలను స్థాపించారు. 38 వేల పాఠశాలల నిర్మాణం, 2.32 లక్షల ఉపాధ్యాయులను నియమించారు. జగన్ ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. నేడు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేయడానికి చర్యలు చేపట్టారు.

## దేశానికే తలమానికంగా ఏపీ ద్వాక్రా వ్యవస్థ:

కోటి 11 లక్షల మంది సభ్యులతో ఏపీ డ్వాక్రా వ్యవస్థను దేశంలో మొదటి స్థానంలో ఉందంటే అందుకు అధ్యుడు మన చంద్రన్న. రూ. 60 వేల కోట్ల బ్యాంకు రుణాలు పొందడంలో మన మహిళలు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. నాడు దీపం పథకం ద్వారా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే... నేడు ఏడాదికి మూడు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తూ ఏడాదికి రూ.2,600కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ విధంగా విజన్ 2020 కోటి మంది మహిళలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించింది.

## విజన్ 2047 తో వికసిత ఆంధ్రప్రదేశ్ :

విజన్ 2020తో ఉమ్మడి రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబు... నేడు విజన్ 2047 తో నవ్యాంధ్రకు కొత్తబాటలు వేస్తున్నారు. 2047 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిని రూ.308 లక్షల కోట్లు (2.4 ట్రిలియన్ డాలర్లు)కు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షల (42,000 డాలర్లు)కు చేర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు. పేదరిక నిర్మూలనకు బాటలు వేస్తూ, ఉపాధి. నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు.2047 నాటికి భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఏపీని నిలిపేందుకు చంద్రన్న అహర్నిశలు శ్రమిస్తున్నారు.

## చందన్న విజన్ తో గ్రహణం వీడిన రహదారులు:

ఉమ్మడి రాష్ట్రంలో స్వర్ణచదుర్భుజి ఆలోచనతో రహదారుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు... పల్లెల నుంచి పట్టణాలకు మెరుగైన రహదారి వ్యవస్థను ఏర్పాటు చేసి పల్లెల్లో ప్రగతికి బాటలు వేశారు. 2014 - 19నవ్యాంధ్రలో 26 వేల సీసీ రహదారులు... 22 వేల కి.మీ. బీటీరోడ్లు పూర్తి చేశారు. 7 వేల కి.మీ. జాతీయ, రాష్ట్ర రహదారులు నిర్మించారు. 2019-24 మధ్య జగన్ హయాంలో గ్రహణం పట్టాయి. 43 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ పట్టించి... రూ.861 కోట్లు ఖర్చు చేసి 20 వేలకి. మీ. రహదారులను చంద్రబాబు బాగు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 జాతీయ రహదారులకు రూ.9,500 కోట్లతో పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. 13. టూరిజానికి అత్యంత ప్రాధాన్యం- దేవాలయాల పరిరక్షణనుఅభివృద్ధి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడం, విదేశీ పర్యటకులను ఆకర్షించేలా చంద్రబాబు గారు నాడు హైదరాబాద్ నేడునవ్యాంధ్రలో ఆలయాలు, బౌద్ధరామాలు, బీచ్ లు, రిసార్ట్ లు అభివృద్ధి చేశారు. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీతో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు, 25 వేల ఉద్యోగాలు సృష్టించేలా శ్రీకారం చుట్టారు. బోట్ టూరిజం, సీప్లేన్ టూరిజంకు శ్రీకారం చుట్టి రుషికొండ బీచ్కు బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ సాధించి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏపీని అభివృద్ధి చేస్తున్నారు.

## మైనార్టీలకు అన్నలా తోడుంటూ సంక్షేమం :

1998లో హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు, హజ్ హౌస్ ను నిర్మించారు. నేడు నవ్యాంధ్రలోకర్నూలులో ఉర్దూవర్సిటీ నిర్మించారు. కడపలో రూ.23 కోట్లతో హజ్ హౌస్ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఉర్దూ డీయస్సీ ద్వారా 1,100 టీచర్ల నియామకం... ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారు. ఇమామ్, మౌజమ్లకు గౌరవ వేతనం, హజ్ యాత్రికులకు రూ. లక్ష సాయం చేస్తున్నారు. నేడు మైనార్టీ సంక్షేమ నిధికి రూ.2,512 కోట్లు కేటాయించి, దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లింల పట్ల చంద్రన్న పెద్దమనసు చాటుకున్నారు.

## ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం:

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో విమానాశ్రయాల విస్తరణ ఒక మైలురాయి. నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, ప్రణాళికాత్మక ఆలోచనలతో దేశంలో తొలి ప్రైవేట్ రంగ విమానాశ్రయం రూపుదిద్దుకుంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మితమైంది, ఇది భారత్లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్లో నిర్మించిన మొదటి విమానాశ్రయంగా నిలిచింది.

## టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు:

1990ల దశకంలో భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక రంగాల ఆధునీకరణ ఒక మైలురాయిగా నిలిచింది, ప్రత్యేకించి టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు సంభవించాయి.టెలిఫోన్ కనెక్షన్ కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండే పరిస్థితిని మార్చడానికి ఆయన కేంద్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు.

## ఐటీ కి ప్రాధాన్యత - హైటెక్ సిటీ నిర్మాణం:

సమాచార సాంకేతిక రంగంలో (ఐటీ) ఆయన తెచ్చిన సంస్కరణలు దేశ రూపురేఖలే మార్చేశాయి. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన "హైటెక్ సిటీ" ఆయన విజన్ ఫలితమే. మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలను ఆకర్షించి, హైటెక్ సిటీ, సైబర్ టవర్స్ వంటి ఆధునిక నిర్మాణాల ద్వారా హైదరాబాద్ను ప్రపంచ ఐటీ హబ్ గా మార్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది

## విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు:

ప్రజల శ్రేయస్సు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ 2020 పేరిట ఒక సమగ్రమైన 20 ఏళ్ల భవిష్యత్ ప్రణాళికను రూపొందించారు. ఆయన దూరదృష్టి వల్ల రాష్ట్రం అనేక రంగాలలో వేగవంతమైన పురోగతిని సాధించింది, విజన్ 2020 ఐటీ రంగానికి మాత్రమే పరిమితం కాకుండా, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల వంటి రంగాలలో కూడా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడింది. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతికతను ప్రవేశపెట్టడం, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడం, విద్యా సంస్థలను బలోపేతం ద్వారా రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించింది.

## డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం:

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డిజిటల్ గవర్నెన్స్ ఆంధ్రప్రదేశ్లో విప్లవాత్మక మార్పుగా రూపొందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా సాంకేతికతను పాలనలో సమన్వయం చేసి ఈ-గవర్నెన్స్ ను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేశారు. దీనివల్ల పౌరులు తమ ఫోన్ల నుండే సర్టిఫికెట్లు, లైసెన్లు, ఫిర్యాదుల నమోదు వంటి సేవలను సులభంగా పొందగలుగుతున్నారు.

## డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం:

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వయంగా డిజిటల్ కరెన్సీ కమిటీకి నారా చంద్రబాబు నాయుడుని అధినేతగా ఎంపిక చేయడం ఆయనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం. డిమానిటైజేషన్ తరువాత దేశాన్ని డిజిటల్ దిశగా తీసుకెళ్లే సమయంలో చంద్రబాబు నాయకత్వం కీలకమైంది. ఆయన కమిటీ ఎం డీ ఆర్ రద్దు, నగదు లావాదేవీల పరిమితులు, ఆధార్ ఆధారిత మైక్రో-ఏటీఎంలు, చిన్న వ్యాపారులకు సబ్సిడీలు వంటి పలు సంస్కరణలను సూచించి దేశ ఆర్థిక వ్యవస్థకు ఆధునికత వైపు మలిచింది. ఈ బాధ్యత ద్వారా చంద్రబాబు కేవలం ఆంధ్రప్రదేశ్ కాకుండా దేశానికి కూడా డిజిటల్ ఆర్థిక దిశ చూపిన దూరదృష్టి గల నాయకుడిగా నిలిచారు.

## స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం:

2015లో నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ అభియాన్ సబ్-గ్రూప్ కమిటీకి కన్వీనర్గా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించారు. దేశంలోని పలు రాష్ట్ర ముఖ్యమంత్రులతో కూడిన ఈ కమిటీ ఆర్థిక వనరుల అంచనా, సాంకేతిక మద్దతు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం వంటి అంశాలపై పని చేసింది. చంద్రబాబు నేతృత్వంలో విద్యా కార్యక్రమాలు, కేంద్ర-రాష్ట్ర నిధుల విభజన, స్వచ్ఛ భారత్ బాండ్లు, వ్యర్థాల నుండి శక్తి ఉత్పత్తి వంటి కీలక సిఫార్సులు వెలువడ్డాయి. ముఖ్యమంత్రిగా ఆయన 2017లో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ ప్రారంభించి, పి.వి. సింధును బ్రాండ్ అంబాసిడర్ గా నియమించారు.

## అన్నా క్యాంటీన్లు:

"ప్రతి పేదవాడికి రూ. 5కే నాణ్యమైన భోజనం" అందించేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. రోజువారీ కూలీలు, విద్యార్థులు, కార్మికులకు పెద్ద అండగా మారాయి.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు శ్రీ అయితాబత్తుల






అమలాపురం, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక ఎర్ర వంతెన వద్ద జనసేన నాయకులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు గౌరవ శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, బిజెపి నాయకులు నల్లా పవన్ కుమార్, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, మాజీ mpp బొర్రా ఈశ్వరరావు, చిక్కం భీముడు, ఆకుల రమణ, నల్లా చిట్టి గండి స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు



# చేనేత సహకార సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు.**





ఉప్పలగుప్తం, సెప్టెంబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో చేనేత సహకార సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, DCMS చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ zptc దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, మాజీ mpp బొర్రా ఈశ్వరరావు, నాగిరెడ్డి సత్తిబాబు, చీకట్ల ఏసు, పుల్లయ్య నాయుడు, మంథా ఫణి మరియు తదితరులు పాల్గొన్నారు



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339